# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం




నల్లగొండ **వార్త**



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 16, మార్చి 2023 16 పేజీలు


# మొదటి రోజు పరీక్ష ప్రశాంతం





**15,862 మంది విద్యార్థులకు గాను 15130 మంది హాజరు**

**732 మంది గైర్హాజరు**

**పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 47 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతిష్టమైన బందోబస్తు మధ్యన నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించారు. నిమిషం నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకులు పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మొత్తం 15862 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 15130 వ ౦ ం ది

2 లో..

**సూర్యాపేట జిల్లాలో 8973 మందికి విద్యార్థులకు గాను 8262 మంది హాజరు**





# వడదెబ్బ నివారణా చర్యలు





**ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటు**

**అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు**

**చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి**

నడిగూడెం, ప్రభాతవార్త: వడదెబ్బ సోకకుండా ఎండల నుండి ప్రజలను కాపాడేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. నివారణ కార్యాచరణ ప్రణా ఆికను రూపొందించే పనిలో అధికారులు నిమ్నగమయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రాల్లో హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసేం దుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. అంతే కాకుండా జిల్లా, డివిజన్ స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హెల్ప్‌లైన్స్, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ 24 గంటలు పనిచేసేలా ఆరోగ్యశాఖ అధికారులు నిర్ణయించారు. వడదెబ్బ సోకితే నివారణ చర్యలకు సంబంధించి మార్గదర్శకాలు కూడా ఆరోగ్యశాఖ అధికారులు జారీ చేశారు. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామపంచాయితీ కార్యాయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

2 లో..



2లో...

# బీఎన్ పోరాటాలు ముందు తరాలకు మార్గదర్శకాలు

**మంత్రి జగదీశ్‌రెడ్డి**

ఆత్మకూర్ఎస్, మార్చి 15, ప్రభాతవార్త: తెలంగాణ పోరాటంలో నిస్వార్థంగా ఉద్యమం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు సాయుధ రైతాంగ పోరాట యోధుడు మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బీమ్‌రెడ్డి నరసింహారెడ్డి పోరాట ఘట్టాలు ముందు



2లో...

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 15 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా



16లో...

# మౌలిక వసతుల కల్పనకు కృషి

**దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్**

# ప్రశాంతంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ వెంకట్రావ్

## మొదటి రోజు 8262 మంది విద్యార్థుల హాజరు

## కట్టుదిట్టంగా పరీక్షల నిర్వహణ



నడిగూడెం, మార్చి 15 ప్రభాతవార్త
సూర్యాపేట జిల్లాలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 33 కేంద్రాలను ఏర్పాటు చేశారు.మొదటి స ంవత్సరం విద్యార్థులు 8973 మందికి గాను 8262 మంది విద్యార్థులు హాజరయ్యారు. 711 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో జానపాటి కృష్ణయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ నారాయణ జూనియర్ కాలేజ్, సాక్షి శ్రీ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, సౌకర్యాల ఏర్పాటు, పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. మొదటి రోజు ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ప్రతిభ జూనియర్ కళాశాల కేంద్రాన్ని డీఐఈవో జానపాటి కృష్ణయ్య తనిఖీ చేశారు. నలంద జూనియర్ కళాశాల కేంద్రాన్ని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తనిఖీ చేసి పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉదయం 8:30 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు.

కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లయింగ్ సా ్కడ్ బృందాలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పకడ్బంది పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు లక్ష్మయ్య, సోమయ్య, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.


# వడదెబ్బ నివారణా చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఎండలు మండుతున్నాయి. చల్లని నీటికి, శీతల పానియాలకు గిరాకీ పెరిగింది, నిత్యం ఎంతో మంది కూలీ పనులకు వెళ్తుంటారు. అంతే కాకుండా వివిధ పనుల నిమిత్త ం ఎండలో వెళ్లక తప్పదు. ఎండ అని కూర్చుంటే పనులు కావు. ఈ నేపథ్యంలో ఎండ దెబ్బకు గురవుతుంటారు. ఎండలో ఎక్కువగా తిరగడంతో గుండె లయ తప్పుతుంది. మెదడు సమతుల్యత ఉండదు. ఈ నేపథ్యంలో మృతి చెందే అవకాశం ఉంటుంది. వడదెబ్బ వలన శరీరంలోని నీటి శాతం కోల్పోతారు. చెమట రాదు. నాడీ వేగం పెరుగుతుంది. కళ్లు మసకబారుతాయి. నివారణ చర్యలు చేపట్టకపోతే కోమాలోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది. పొడి చర్మం ఉండే వారు తొందరగా వడదెబ్బకు గురవుతారు. శరీరంలోని రక్త కణాలు కుంచించుకుపోవడంతో కిడ్నీలు, లివర్ దెబ్బతిని అనుకోకుండా వడదెబ్బకు గురవుతున్నారు. కొన్నిసార్లు ఇళ్లల్లో ఉండే వారు కూడా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇళ్లల్లో ఎక్కువ వేడి ఉన్నప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. సహజంగా శరీర సాధారణ ఉష్ణోగ్రత 98.4 డిగ్రీలు ఫారన్‌హీట్ ఉంటుంది. శరీర ఉష్ణోగ్రతలు 104, 106 డిగ్రీల ఫారన్‌హీట్‌కు పెరిగితే వడదెబ్బకు గురైనట్లు గుర్తిస్తారు. వేసవిలో ఎక్కువ సేపు ఎండలో పనిచేసే కూలీలు కార్మికులు, ఉద్యోగులు, వృద్దులు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ క్రమంలో వడదెబ్బ సోకకుండా ఎండల నుండి ప్రజలను కాపాడేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. నివారణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో అధికారులు నిమ్నగమయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రాల్లో హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. అంతే కాకుండా జిల్లా, డివిజన్ స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హెల్ప్‌లైన్స్, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ 24 గంటలు పనిచేసేలా ఆరోగ్యశాఖ అధికారులు నిర్ణయించారు. వడదెబ్బ సోకితే నివారణ చర్యలకు సంబంధించి మార్గదర్శకాలు కూడా ఆరోగ్యశాఖ అధికారులు జారీ చేశారు. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామపంచాయితీ కార్యాయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మార్గదర్శకాల్లో పేర్కొనా ్నరు. వడదెబ్బకు సంబంధించి సీరియస్ కేసులు వస్తే మెరుగైన చికిత్స నిమిత్తం సమీపంలో ఉన్న ఆసుపత్రులకు తరలించాలి. ప్రాథమిక చికిత్సలో భాగంగా వైద్య సిబ ్బందికి శిక్షణ కూడా ఇవ్వాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్ణయించారు. వృద్దులు, గర్భిణీలు, చిన్నపిల్లలు ఎండకు దూరంగా ఉండాలి. కూలీలు, కార్మికులు మధ్యాహ్న సమయంలో పనులు చేయకూడదు. రోజుకు 2-3 గంటల పాటు విశ్రాంతి తీసుకోవాలి. విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. మంచి నీటి పైపుల నుండి నీరు లీకవకుండా జాగ్రత్తలు చేపట్టాలి. సీరియస్ కేసులను ఆసుపత్రులకు తరలించినప్పుడు తగిన ఏర్పాట్లు చేయాలి. పడకలను సిద్దంగా ఉంచాలి. వేసవిలో మానవ శరీరానికి అవసరమైన నీరు తాగాలి. నిమ్మరసం, మజ్జిగ, తాగేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. పండ్ల రసాలు ఎక్కువగా తాగాలి. పుచ్చకాయలను తినాలి. తేలికైన కాటన్ వస్త్రాలను ధరించాలి. ఎండకు వెళ్తున్న క్రమంలో టోపి, గొడుగు వాడాలి. మధ్యాహ్న సమయ ంలో ఇళ్ల కిటికీలు మూయాలి. టీ, కాఫీ ఊఎక్కువగా తాగకూడదు. వడదెబ్బకు గురైన బాధితుల వద్దకు ఆరోగ్య సిబ్బంది వెళ్లి చికిత్సలు చేయాలని అధికారులు ఆదేశించారు. నివారణలో భాగంగా బాధితులు తీసుకోవాల్సి జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. ఎండలు ముదురుతుండడంతో పనులకు వెళ్లాలంటే కూలీలు, కార్మికులు భయపడుతున్నారు. కుటుంబాల పోషణకు వెళ్లక తప్పడం లేదు. ఎండలో పనిచేస్తే వడదెబ్బ సోకే ప్రమాదం ఉంది. దీంతో వైద్య ఆరోగ ్యశాఖ స్పందించి నివారణ చర్యలు చేపట్టింది. జూన్ వరకు ఎండలు ఉండనున్నందున ప్రజలు వడదెబ్బ సోకకుండా తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా ఉపాధి కూలీలు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇబ్బంది అనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి వడదెబ్బను అధిగమించాలి.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం

మేళ్ళచెరువు మార్చి 15 ప్రభాతవార్త
స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధ వారం శ్రీశ్రీశ్రీత్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీత్రిదండి దేవనాథ రామానుజజీయర్‌స్వామిల సారధ్యంలో శ్రీవెంకటేశ్వరస్వామివారి కళ్యాణ మ హోత్సవ కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తొలుత స్వామివారు అమ్మవార్లు మేళతాళ ములు, భజన కోలాటములతో కళ్యాణ మండపం వివాహవేదికపైకి చేరుకున్నారు. తదుపరి వాసుదేవపుణ్యాహవచనం, శ్రీ విశ ్వక్సే నారాధన, ప్రార్థనలు, కంకణధారణ, రక్షసూ త్రయజ్ఞోపవీతధారణ, పూజలు, ఆవుపెరుగు, తేనె మిశ్రమంతో గల మధుపర్కనివేదన,



రామానుజదాసులు డా.జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి దంపతులు పట్టువస్త్రాల సమర్పణ, చం ద్రునికి ఆహ్వాన, మహాసంకల్పనపఠనం, జీలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వారణామయి పూబ ంతులాట, హారతులు, మాలమార్పిడిలు, బ్రహ్మముడి, అప్పగింతలు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, వే లాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ, నిత్యపూర్ణాహుతి, గరుడవాహనసేవ,పలు సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. 10 సంవత్సరాలు సేవలు దాటిన ఉద్యోగులందరికీ గోల్డ్ మెడల్స్ (బంగారు) బహు మతులందజేశారు. భక్తులందరికీ పంచాంగ క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమాలలో యరబెల్లి మురళీధర్ రావు పటేల్, మునగాల రామమోహన్‌రావు అరుణ, జూపల్లి వినోద్‌రావు భార్గవి, రంజిత్‌రావు రాజిత, రామురావు మేఘన, శ్యామురావు ఐశ్వర్య, డైరెక్టర్లు నారంగ్, చంద్రశేఖర్‌పాండే, వీరయ్యచౌదరి పుల్లమ్మ, గుడిపూడి సుధాకర్‌రావు అరుణ, నందనముడి శ్రీనివాసరావు అనురాధ, గుండా లక్ష్మీనా రాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, దయాకర్‌రావు, రాము, శ్రీనివాసరావు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు, ముడుంబై నర్సి ంహ రంగాచార్యులు, శ్రీమన్నా రాయణచార్యులు, వెంకటకృష్ణమాచార్యులు, శ్రీ రంగనాధాచా ర్యులు, నడాదూర్ శేషాచార్యులు, అధిక సంఖ్య లో వేదపండితులు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి..)

మొదటి సంవత్సరంలో మొత్తం 732 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జనరల్‌లో 551 మంది విద్యార్థులు, ఒకేషనల్‌లో 181 విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిట్టింగ్‌స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు చీఫ్ సూపరింటెండెంట్, 47 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు పరీక్షను పర్యవేక్షించినట్లు జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి దస్రూనాయక్ తెలిపారు. ఉదయం 9 గంటల తర్వాత పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులను అధికారులను అనుమతించలేదు.

**ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం పరీక్షలను మొదటి రోజున నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం పరీక్షా సరళిని కలెక్టర్ పరిశీలించారు.

# బీఎస్ పోరాటాలు ముందు తరాలకు మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి..)



తరాలకు మార్గదర్శకాలు కావాలని రాష్ట్ర ఐటీ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం బియన్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆత్మకూర్ మండలం తుమ్మలపెన్‌పహాడ్ క్రాస్ రోడ్డు వద్ద బీఎన్ విగ్రహావిష్కరణ, దాచారం గ్రామంలో స్మారక గ్రంథాలయ భవనంను ప్రారంభించి మా ట్లాడారు. ప్రప ంచానికి తెలం గాణను పరిచయం చేసిన యోధుడు బీఎన్ అన్నారు. తెలంగాణ సమాజం స్వేచ్ఛగా ఉందంటే దానికి కారణం బీఎన్ పోరాట ఫలితమే అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 12 లక్షలతో సైడ్ కాలువలు, 20 లక్షలతో గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, సర్పంచ్ మహమ్మద్ అలీ, ఎంపీటీసీ గంపల నాగేంద్ర, సుందర్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ స్వర్ణలత, చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తూడి నర్సింహారావు, బ్రహ్మం, శిల్పి శ్రీనివాస్‌రెడ్డి, బొళ్ల సోమిరెడ్డి, బీఎస్ కుమారుడు ప్రభాకర్‌రెడ్డి, మేనల్లులు మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. అనంతరం స్వామి. అమ్మవార్లకు గరుడ వాహన సేవ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, మార్చి 15 (ప్రభాతవార్త):
మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రేబల్లె యశోద రమేష్, రైతు సమన్వయ సమితి చైర్మన్ సుంకర అజయ్‌కుమార్, ఉపసర్పంచ్ గుండు లింగారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి యెల్లా శ్రీశైలం మాట్లాడుతూ ఈ కంటి వెలుగు శిబిరంలో 135 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 59 మందికి రీడింగ్ కళ్లద్దాలు అందించడంతో పాటు 15 మందికి చుక్కల మందు, 26 మందికి కళ్లద్దాలు ఆర్డర్ పెట్టడంతో పాటు 15 మందిని ఆపరేషన్ల నిమిత్తం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, క్యాంపు మెడికల్ ఆఫీసర్ కత్తి రవళి, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, వినోద, లింగం రామకృష్ణ, సీతా ప్రభాకర్, కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు కోటయ్య, వెంకటేశ్వర్లు, రోజారాణి, ఎఎన్ఎం నర్సమ్మ, రమేష్, నాగమణి, భాగ్యలక్ష్మి, పద్మ, నాగమ్మ, జ్యోతి, రమణ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ గ్రామశాఖ విస్తృత స్థాయి సమావేశం

అనంతగిరి, మార్చి 15 (ప్రభాతవార్త):



ఈ నెల 17న మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో నిర్వహించనున్న బిఆర్ఎస్ మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన గోండ్రియాలలో జరిగే మండల మహాసభకు గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజారిటీతో మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ వెంకటేశ్వర్లు, ధారావత్ రామకృష్ణ, భూక్యా కోటేశ్వరరావు, పానుగోతు రాధాకృష్ణ, గుగులోతు రవి, వాసు, నగేష్, సుబ్బారావు, మాలోతు ఉదయ్‌కుమార్, బాణోతు కోటేశ్వరరావు, భూక్యా భిక్షం, గుగులోతు తులసీరామ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నడిగూడెం, మార్చి 15 (ప్రభాతవార్త):



మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియెట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కేంద్రంలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం సెకండ్ లాంగ్వేజి పరీక్ష నిర్వహించారు. 242 మంది విద్యార్థులకు గాను 227 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. 15 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 206 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఆర్. పిచ్చిరెడ్డి తెలిపారు. ఉదయం 8:30 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ప్రశాంతంగా పరీక్షలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్లు బలభీమరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు రెండు కేంద్రాలను తనిఖీ చేశారు.

# ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

నడిగూడెం, మార్చి 15 (ప్రభాతవార్త):



బిఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం జయంతి వేడుకలను మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యులు పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారాన్ని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నిలబెట్టిన గొప్ప నాయకుడు కాన్షీరాం అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. 1971లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనార్టీ సంక్షేమ సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. బహుజనుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి పాతకొట్ల శ్రీనివాస్, ఇంచార్జి కొండా భీమయ్య, ఉపేందర్, శ్యామ్, మంజుల, కోటయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

మునగాల, మార్చి 15 (ప్రభాతవార్త):



బహుజన సమాజ్ పార్టీ రూపకర్త కాన్షీరాం 85వ జయంతి వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్షీరాం ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క బహుజన బిడ్డ అసెంబ్లీకి పోయేలా రాజకీయ చైతన్యం కావాలని కోరుకున్నాడన్నారు. రాబోయే ఎన్నికల్లో కోదాడలో ఖచ్చితంగా నీలి జెండా ఎగురవేస్తామని కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం కల్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ఉపేందర్, జ్యోతి, కోట మన్మథుడు, చిట్టిబాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను పొందవచ్చు

నడిగూడెం, మార్చి 15 (ప్రభాతవార్త):




భవన నిర్మాణ కార్మికులు లేబర్ శిక్షణ పొందితే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను పొందవచ్చని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. 40 మందికి శిక్షణ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డును పొందితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలను పొందవచ్చన్నారు. ఉచిత శిక్షణ ఇచ్చిన అనంతరం ఒక్కొక్కరికి రూ. 4500 స్టైఫండ్ కూడా ఇస్తారన్నారు. టీ షర్టులు, బ్యాగులు, తాపీ మేస్త్రీలకు హెల్మెట్‌లు, నోట్‌బుక్స్, పెన్నులు, సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తారన్నారు. నేషనల్ కన్‌స్ట్రక్షన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

# ఎరువులు తయారు చేయాలి

నడిగూడెం, మార్చి 15 (ప్రభాతవార్త):



గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరు చేసి ఎరువులు తయారు చేయడంలో ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా ఫారెస్ట్ అధికారి, మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, వనసేవకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో చెత్తను సేకరించిన అనంతరం వేరు చేసి వర్మి కంపోస్టు తయారు చేస్తే గ్రామపంచాయితీలకు ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు. ఈజీఎస్ పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో పనులను గుర్తించి ముమ్మరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఏపీవో నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకాల్లో కిట్స్ విద్యార్థినిల ఎంపిక

కోదాడ రూరల్, మార్చి 15 (ప్రభాతవార్త):



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు బెంగుళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ ఖ సొల్యూషన్ సంస్థ అయిన ఇంటెల్లా ప్లాంట్ సొల్యూషన్ సంస్థలో 16 మంది నియామకం అయినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఇంటెల్లి ప్లాంట్ సాఫ్ట్‌వేర్ సంస్థ నియామకం పొందిన విద్యార్థినిలకు ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఒక్కొక్కరికి వార్షిక వేతనం రూ. 7.25 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. నియామకం అయిన విద్యార్థులను కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, డైరెక్టర్ సిహెచ్. నాగార్జునరావు, ఎవో కృష్ణారావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

మునగాల, మార్చి 15 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని మాధవరం ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జి. సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మన ఊరు – మన బడి పనుల పురోగతి, మధ్యాహ్న భోజన తీరుతెన్నులను గురించి అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కోదాడ రూరల్, మార్చి 15 (ప్రభాతవార్త):



రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు పట్టణం లోని ఏడు పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా నిర్వహించారు. ప్రథమ సంవత్సరం సెకండ్ లాంగ్వేజి పరీక్షకు 2168 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2028 విద్యార్థులు హాజరయ్యారు. 176 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షా సమయానికి హాజరైనట్లు సంబంధిత కేంద్రాల కోఆర్డినేటర్లు, ఇంటర్ పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు.

## ఆయుష్మాన్ భారత్ పేదలకు వరం : సంకినేని

పెన్‌పహాడ్, మార్చి 15, (ప్రభాతవార్త):



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు వరం లాంటిదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షలు, ఉచిత భీమా, పొందాలంటే కుటుంబ సభ్యులందరూ ఆన్లైన్ చేయించుకోవాలని తెలిపారు. ఆరు నెలలుగా గ్రామపంచాయితీ కార్మికులకు జీతాలు ఇవ్వపోగా వారితో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపించారు. మద్యం రేట్లు పెంచి ఊరుకో, గల్లికోక వైన్, బెల్ట్ షాపులు చేసి ప్రజల సొమ్మును దోచుకుంటారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకిక తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మన్మధరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, బైరెడ్డి రాంరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సామ మధుసుదన్‌రెడ్డి, ఆరే ప్రభాకర్, సునావత్ నరహరి, లకావత్ వీరన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను నాటాలి

మోతె, మార్చి 15, (ప్రభాతవార్త):



వ్యవసాయంలో నాణ్యమైన విత్తనాలను నాటాలని ఏడీఏ వాసు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో వరి పొలాలను ఆయన పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలు నాటడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చునని, వరిలో అగ్గి తెగులు రాకుండా మందులు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. రైతులు వ్యవసాయ అదికారులు సూచనలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు ధర్నా

నూతనకల్, మార్చి 15, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని బీసీ వసతి గృహ వార్డెన్ సస్పెండ్ చేయాలని వసతి గృహం ముందు బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దన్యాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ ఒక్క రోజు కూడా వార్డెన్ హాస్టల్‌కు రావడం లేదన్నారు. వార్డెన్ ఎవరో కూడా విద్యార్థులకు తెలియని పరిస్థితి ఏర్పడిందని రాత్రి సమయాల్లో విద్యార్థులకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడితే చూసుకునే నాదుడే లేరన్నారు. ఎప్పుడో ఒకసారి హాస్టల్‌కు వచ్చి వార్డెన్ రిజిస్టర్‌లో సంతకాలు చేసుకొని వెళ్లిపోతున్నారన్నారు. తప్పు స్థానికంగా ఉండడం లేదని అన్నారు. తక్షణమే ఉన్నత అదికారులు స్పందించి వార్డెన్‌ని సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. పై అధికారులకు లిఖితపూర్వకంగా తగిన సాక్ష్యాలతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నివేదిక పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బానోత్ వినోద్‌కుమార్, అజయ్, వేణు, చింటూ, సూర్య, రాము, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

పెన్‌పహాడ్, మార్చి 15, (ప్రభాతవార్త):

బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిలభారత కమిటీ తెలుగులో బాగంగా మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జనచైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ, అమిషాల నేతృత్యంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై బారాలు మోపుతుందన్నారు. ఈ సందర్భంగా కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల పట్టణ కేంద్రాల్లో భారీ సభలు నిర్వహిస్తున్నామని ఈ సభలకు బీజేపీ హేతర శక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, ఎల్గూరి గోవింద్ జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, దనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్, చిన్నపంగా నర్సయ్య, నాయకులు వజ్జ శ్రీనివాస్, వల్లపు దాసు సాయికుమార్, మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దిష్టిబొమ్మ దహనం

ఆలేరు, మార్చి 15, (ప్రభాతవార్త):

ఆలేరు పట్టణ కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతకింది కీర్తి ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల కుటుంబాలపైన మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం రోజున దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ అతనిపై కేసు నమోదు చేయాలని పిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ చిరుమర్తి లింగయ్య ఖబర్దార్ మీ ప్రభుత్వంలో మహిళలు అంటే విలువ లేదు. మహిళలకు రక్షణ లేదు రానున్న కాలంలో బారతీయ జనతా పార్టీ



ప్రభుత్వం ఏర్పడుతుందని, అప్పుడు ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బదుగు జహంగీర్ జిల్లా ఓబీసీ కార్యదర్శి తునికి దశరథ పట్టణ కార్యదర్శి కటకం రాజు పట్టణ ఉపాధ్యక్షులు జెట్ట సిద్దులు, పగడాల శ్రీనివాస్, కల్లెం రాజు కార్యదర్శులు కుండే గణేష్ కుడికాల మురళి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు పస్తం ఆంజనేయులు కిసాన్ మోర్చా అధ్యక్షులు నందగంగేష్ సీనియర్ నాయకులు బందెల సుభాష్, రాజశేఖర్, జుకంటి సిద్దులు, కొమురయ్య, అమృతం నరసింహులు సుక్క చంద్రయ్య, బీజేవైఎం నాయకులు కటకం వెంకటేష్, మహిళా నాయకులు విజయ, మహేశ్వరి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై ప్రజలు అవగాహన కార్యక్రమం

అర్వపల్లి, మార్చి 15, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సారది ఆధ్వర్యంలో ఆటపాటలతో ప్రజలకు అవగాహన కార్యక్రమం మండల పరిదిలోని అడివేముల గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీం లీడర్ మేడిపల్లి వేణు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ల పద్మ వెంకటయ్య, వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుతో పేద ప్రజల్లో నూతన వెలుగులు

నూతనకల్, మార్చి 15, (ప్రభాతవార్త):



కంటి వెలుగు కార్యక్రమంతో పేద ప్రజల్లో నూతన వెలుగులు నిండుతాయని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి బుధవారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరుగంటి ఉషా రాం కిషన్‌రావు, స్థానిక ఎంపీటీసీ ఉన్న లక్ష్మీ, ఉపసర్పంచ్ మున్న లింగయ్య, వైద్యాదికారి కీసర ఆశ్రీతరెడ్డి, తారమ్మ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ తోనే బంగారు భవిష్యత్తు

ఆలేరు, మార్చి 15, (ప్రభాతవార్త):

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆర్మీ అధికారి షబ్బీర్, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో స్థానిక జెడ్‌హెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2023/ 24 సంవత్సరానికి గాను పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్‌కి సంబంధించిన సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 70 మంది విద్యార్థులకు వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి 19 మంది బాలికలు, 21 మంది బాలురు మొత్తం 40 మందిని ఎంపిక చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ వరంగల్ అధికారులు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్, ఖాజా అలీ, మంద సోమరాజు, యోగేశ్వర్‌రావు, హరనాథ్‌రెడ్డి, సాంబశివ, నవీన్, మురళి, రవి, వేణు, మేరీ స్వరూపరాణి, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, స్వర్ణలత, మీరా, కవిత, దుర్గమ్మ, కాడెట్లు, అర్చన, బాను, శ్రీజశ్విని, హేమంత్, అక్షర్, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

## -సీపీయం మండల కార్యదర్శి మద్దెపురం రాజు

*గుండాల, ప్రభాతవార్త :*

పత్తికొనుగోలు బాధ్యతల నుండి కేంద్ర ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని సీపీయం మండల కార్యదర్శి మద్దె రాజు ఆరోపించారు. బుధవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీయం కార్యక్రమం నిర్వహించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ .. మద్దతు ధఱ ప్రకటించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలలో అక్టోబర్, నవంబర్ మాసంలో ప్రారంభించాల్సి ఉండగా నేటికి అవి ప్రారంభం కాకపోవడంతో రైతుల ఇళ్ళలో పత్తి నిల్వలు పేరుకుపోయి రైతుల కుటుంబాలు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. పత్తి కొనుగోళ్ళ బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. గుండాల మండలంలో మధ్య దళారులు రైతుల అమాయకత్వాన్ని నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ తూకంలో మోసాలకు పాల్పడుతూ రైతులను నష్టాల పాలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, మార్కెట్ సౌకర్యం పూర్తిగా ప్రైవేటు రంగం కావడం వల్ల రైతాంగం దివాలా తీస్తుందన్నారు. మరోపక్క ప్రతి నిత్యం పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి అన్నారు. లాభసాటి వ్యవసాయం, రైతు రాజు అనే పదాలు రాజకీయ నాయకుల ఉపన్యాసాలలో తప్ప రైతు కుటుంబాల నిత్య జీవన ఆర్థిక స్థితిగతుల్లో చెప్పుకోదగ్గ మార్పు కనబడటం లేదన్నారు. అందుకనే తెలంగాణ రైతులు రోడ్లపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వ తిరోగమన వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గుండాల మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, మహమ్మద్ ఖలీల్, బత్తిని బిక్షం, కొలిచెలిమ అబ్బయ్య, రైతులు పాల్గొన్నారు.

# వలిగొండ పోలీసులను సన్మానించిన వేములకొండ గ్రామస్తులు

*వలిగొండ, ప్రభాతవార్త :*



మండలంలోని వేములకొండ గ్రామంలో వ్యవసాయ పొలంలో పనిచేస్తున్న మహిళ మెడలో నుండి పుస్తెలతాడు దొంగలించిన దొంగలను అనతికాలంలోనే పట్టుకున్న సందర్భంగా బుధవారం వేములకొండ నాయకులు, గ్రామస్తులు ఎస్సై పెండ్యాల ప్రభాకర్, ఏఎస్సై శ్యాంసుందర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని శాలువాతో సత్కరించి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులిపలుప్రల అజయ్య, అంబటి మోహన్, శాగంటి మత్స్యగిరి, ఆకుల రాజేష్, జినుకల నర్సింహా, పల్ల మహేష్, నలికే శశీదర్, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డులు బాధ్యతను పెంచుతాయి

## -జేవీవీ జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి

*మోత్కూరు, ప్రభాతవార్త :*


అవార్డులు బాధ్యతలు పెంచుతాయని బాధ్యతాయుతంగా సామాజిక సేవ చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని జనవిజ్ఞాన వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి అన్నారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య ఇటీవల పుడమి సాహితీ సంస్థ ద్వారా ఉత్తమ సామాజిక సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా మంగళవారం రాత్రి మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని టీఎస్‌యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక టీఎస్‌యూటిఎఫ్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అంజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కరాచారి మాట్లాడుతూ .. అంజయ్య గ్రామసర్పంచ్‌గా బుజిలాపురంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామంలోని ఉన్నత పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యుడిగా అనేక సేవా కార్యక్రమాల్లో తన వంతు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో




విశ్రాంత ఉద్యోగుల సంఘం (టాప్రా) యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి యామగాని బుగ్గయ్య, మోత్కూరు మండల బాధ్యులు వారాల యాదగిరి, మొగుళ్ళపల్లి సోమయ్య, సుబ్రహ్మణ్యశర్మ, మహేశ్వరం రామయ్య, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు టి.ఉప్పలయ్య, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్నారం సత్తయ్య, ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షుడు దర్శనం వెంకన్న, ఉపాధ్యాయులు దడిపల్లి శ్రీనివాస్, మందుల కృష్ణ, చేపూరి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో శ్రీ సాయి కళ్యాణ మండపం లో బుధవారం గ్రామానికి చెందిన జాలిగామ కృష్ణ సహోదరి జలిగామ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, బిఆర్ఎస్ యువ నేత గట్టు తేజస్వి నిఖిల్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, దత్తాయిపల్లి సర్పంచ్ వెన్నుకూచి రామ్మోహన్ శర్మ, నాయకులు సుంకరి శెట్టయ్య, బద్దు నాయక్, భాస్కర్ నాయక్, నల్ల శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫాంపై సాగుపై అవగాహన

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*



అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన పూలపెల్లి సంజీవరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 6.20 ఎకరాల్లో ఆయిల్‌ఫాం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ఉద్యాన అధికారి నసీమ మాట్లాడుతూ .. ఆయిల్‌ఫాం పంట వేయడం వలన అధిక ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపారు. అంతర పంటగా పత్తి, కంది, కూరగాయలు వంట పంటలు వేసుకోవచ్చని, ఈ పంట వేసిన తరువాత 4వ సంవత్సరం నుండి దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దర్శనాల అజయ్య, సర్పంచ్ బాలెంల త్రివేణి, ఎంపీటీసీ భారతమ్మ, ఆయిల్ ఫాం ఫీల్డ్ అధికారి మమత, రైతులు బుచ్చిరెడ్డి, రేణుక, లక్ష్మారెడ్డి, సోమిరెడ్డి, డ్రిప్ కంపెనీ అధికారులు, సురేష్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మల్లయ్యచారి

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*





యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం సీనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కమిటీ సభ్యులు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు మారోజు మల్లయ్యచారి మాట్లాడుతూ .. తన ఎన్నికకు సహకరించిన వారందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. విలేఖరుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతానని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం పరంగా విలేకర్లకు తగిన సంక్షేమ పథకాలు లభించేలా నిరంతర తన తోటి మిత్రులతో కలిసి పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పరమేష్‌గూడెపు చిన్న వెంకన్న, బైరెడ్డి మనోహర్‌రెడ్డి, దాసరి బాలకృష్ణ, కడియం నాగయ్య, పరిగెల కనకయ్య, ఉపాధ్యక్షులు బాలెంల విద్యాసాగర్, పొన్నాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అందుబాటులో లేకున్నా తోటి మిత్రుడికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో విలేఖరులు చింత ప్రవీణ్( కళాశ్రీ), బీసు రాజశేఖర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



గౌస్ కొండలో మంగళవారం గ్రామానికి చెందిన తూపల్లి సత్తమ్మ రూ.39వేలు, మర్రి వెంకటరెడ్డి రూ.24వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరు కాగా ఆ చెక్కులను బాధితులకు బిఆర్ఎస్ నాయకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వాకిట బాల్రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం బాల్రెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, కానుగు పోచయ్య, నాంపల్లి రాంరెడ్డి, గొంగిడి వెంకట్‌రెడ్డి, పాండాల అశోక్, మనుకుంట్ల దేవేందర్, దుబ్బాక యాదయ్య, కాసుల ప్రసాద్, సుమన్, మల్లేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

భూదాన్ పోచంపల్లి మంగళవారం ఇంటర్ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పురపాలక కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ ఏర్పాటు చేసిన రెండు సెంటర్‌లలో 327 మంది విద్యార్థులకుగాను తెలుగు, హిందీ సబ్జెక్టులో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 150 మంది కేటాయించిన అందుల 148 మంది హాజరుయ్యారు. ఆదర్శ పాఠశాలలో సెంటర్లు 176 మంది విద్యార్థులకు గాను 176 మంది హాజరుయ్యారని పరీక్ష అధికారి కోట విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.



# ప్రశాంతం వాతావరణంలో జరిగిన ఇంటర్ పరీక్షలు

*వలిగొండ, ప్రభాతవార్త :*

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. వలిగొండలోని ప్రభుత్వ వెంకటేశ్వర జూనియర్ కళాశాల లోతుకుంట మోడల్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, బుధవారం జరిగిన ప్రథమ సంగర పరీక్షలకు ప్రభుత్వ కళాశాలలో 8 మంది, మోడల్ స్కూల్‌లో 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

# రాజాపేటలో ఘనంగా కాన్షిరాం జయంతి వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలో మండలాధ్యక్షులు కొమ్ము ప్రకాశ్ అధ్యక్షతన బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరాం 89వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి, అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా మహిళా కన్వీనర్ కొమ్ము సరిత, ఆలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు రాపోలు నర్సి రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ గంధమల్ల లింగస్వామి మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయాలలో ఒక కీలక మలుపు తిప్పిన గొప్ప యోధుడు, అగ్రకుల మనువాదుల మెడలు వంచి బహుజనలకు కూడగట్టి ధన రహిత రాజకీయాలను బహుజనులకు నేర్పించి రాజకీయ రుచిని



చూపించిన కింగ్ మేకర్ అని ఉత్తర్రప్రదేశ్లో బహుజన మహిళ మాయతిని 4 సార్లు ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షిరాందేనని కొనియాడారు. బహుజన్ సమాజ్ పార్టీని ముఖ్యంగా దేశంలో అధిక సంఖ్యాకులైన బీసీల కోసమే ఏర్పాటు చేశారని తెలిపారు. అంతటి మహానుభావుడు మహిళలను గౌరవించి మహిళల్నిముందు వారుసలో ఉంచాదని నేటి తరం నాయకులు అది గమనించాలని అన్నారు. కేవలం ఒక సైకిల్పై ప్రయాణిస్తూ జాతీయ పార్టీగా బహుజన్ సమాజ్ పార్టీని పటిష్టపరిచాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోని సెక్టార్ నాయకులు కలకుంట్ల కొమురయ్య, జంగ శ్రీకాంత్, గుండు వెంకటేష్, భూపతి నాగరాజు, అంబేద్కర్, దుబ్బసి శీను, అమరేందర్, రాజు అనిల్, బాబు, కరుణాకర్, లింగం, విష్ణు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి

మునుగోడు, మార్చి 15 ప్రభాతవార్త

దేశంలో బిజెపి నాయకత్వంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జీపు జాతను ఆయన జెండా ఊపి ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత బిజెపి ప్రభుత్వం రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు



తగ్గిస్తున్నాయని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇసా ్తమన్న రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్లో రూ. 15 లక్షలు వేస్తామని వాగ్దానాలు చేసిన మోదీ వాగ్దానాలకు భిన్నంగా కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఈ విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న మూడు సంఘాల ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిపిఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, యాసరాని శ్రీను, వేముల శ్రీను, లింగస్వామి, సాగర్ల మల్లేష్, గోస్కొండ నర్సింహా, కొమ్ము లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు కరెంట్ ఇస్త్రీ పెట్టెలు అందించిన పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండ టౌన్, మార్చి 15 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనా విధానం మేరకు తెలంగాణ ప్రభుత్వం రజక సోదరులకు 250 యూనిట్ల కరెంట్ ఉచితంగా అందిస్తున్న నేపధ్యంలో పట్టణంలోని రజకులకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆర్కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ సొంత ఫౌండేషన్ ద్వారా కరెంట్ ఇస్త్రీ పెట్టెలను అందజేశారు. పట్టణంలోని శ్రీనగర్ కాలనీ, విటి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, శ్రీరామ్నగర్ కాలనీ, రవీంద్రనాగార్ కాలనీ, మ గ్రిగూడెం శివాజీ నగర్, సావర్కర్ నగర్ కాలనీ, ఆర్టిసి కాలనీ, రామగిరి, దేవరకొండ రోడ్డు కాలనీ, ప్రకాశం బజార్, బొట్టుగూడ, మిర్యాలగూడ రోడ్డు తదితర కాలనీల్లోని రజకులకు స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి ఆయన కరెంట్ ఇస్త్రీ



పెట్టెలను అందజేశారు. ఈ జిల్లా నాయకులు దామునూరి శ్రీనివాస్, నాగిళ్ల యాదయ్య, జంజీరాల శేఖర్, ఎలిజాల శంకర్, పగిళ్ల సైదులు, దామెర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బహుజన రాజ్యం రావాలి

మునుగోడు, మార్చి 15 ప్రభాతవార్త



బిఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో కాన్షీరాం 89వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొట్ట శివ కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బహుజన రాజ్యాన్ని నిర్మించాలని, బడుగు బలహీన వర్గాలు రాజ్యంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రాల నాగయ్య, కత్తుల పరమేష్, గోలి ప్రవీణ్, హరీష్, పందుల సురేష్, ఈరపురి జనార్దన్, తీగల రమేష్, వెంకట్, వేణు, కట్టెల నరేష్, కత్తుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కనగల్, మార్చి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన గంట శ్రీను ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందడంతో బుధవారం బిజెపి నాయకులు నాగం వర్షిత్రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీను మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు తన వంతుగా రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదిత కటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరందాసు కనకయ్య, గడ్డం మహేష్, బెజవాడ నందగౌడ్, గోపి, వినోద్, శేఖర్, యాదగిరి, జనగాం భిక్షం, పగడాల వెంకటేశ్వర్లు, కొంగల రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# గంట నర్సిరెడ్డి మరణం సమాజానికి తీరని లోటు

నల్లగొండ టౌన్, మార్చి 15 ప్రభాతవార్త




కా మ్రేడ్ గంట నర్సిరెడ్డి మరణం సమాజానికి, ప్రభుత్వ విద్యారంగానికి తీరని లోటని, ఆయన ప్రభుత్వ విద్యారంగానికి ఎంతో సేవ చేశారని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గంట నర్సిరెడ్డి సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత ్వ విద్యా రంగాన్ని కాపాడడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాన్ని వ్యతిరేకించేడమే గంట నర్సిరెడ్డి ఆశయ సాధన అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్రెడ్డి, నాగమణి, అధ ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం, పెన్షనర్ల స ంఘం జిల్లా అధ్యక్షుడు జగదీష్ చంద్ర, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకులు, జవివే జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాసాచారి, అరుణ, శేఖర్ రెడ్డి, విజయేందర్రెడ్డి, అరుణ, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్, మార్చి 15 ప్రభాతవార్త

తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా సదస్సు బుధవారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్లో జరిగింది. ఈ సదస్సులో గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు గొర్ల నాగరాజు, అధ్యక్షులుగా సాగర్ల మల్లేష్, ఉపాధ్యక్షులు కంపె నరేష్, మర్రి రామలింగం, నల్లవెల్లి స్వామి, గంట వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా అవిశెట్టి శంకరయ్య, సహాయ కార్యదర్శులు రెముడాల ఆనంద్, నల్లబోతు సోమయ్య, జాల ఆంజనేయులు, పాక మల్లయ్య, కోశాధికారిగా మెట్టు నరసింహలతో పాటు 15 మందితో జిల్లా కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అవిశెట్టి శంకరయ్యలను ఎన్నుకున్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ వస్పరి ధనలక్ష్మి విష్ణు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ వస్పరి ధనలక్ష్మి విష్ణు ప్రారంభించారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరిగౌడ్, ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప, డాక్టర్ భరత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వోసి చెక్కు మంజూరు

అనంతగిరి, మార్చి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన గుండ్లపల్లి ఉపేందర్ గత కొన్ని రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో భాదపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో చికిత్సకు సంబంధించి ఖర్చు అధికమవుతుండడంతో ముదిరాజ్ రాష్ట్ర యువత అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంతో తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2.50 లక్షలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ భాదిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మోతె, మార్చి 15, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట రెడ్డి తల్లి కొద్ది రోజుల క్రితం మరణించారు. ఆ కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి పరామర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, మోతె మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వెలుగు వీరయ్య, బొడ్డు నర్సయ్య, సామపెద్ద వెంకటరెడ్డి, తుమ్మేటి అశోక్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బొల్లం నారాయణ, నల్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్, మార్చి 15, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన జటంగి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సర్పంచ్ మూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం, నాయకులు పన్నాల సైదిరెడ్డి 5000 రూపాయలు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తాడూరి సైదులు గౌడ్ 25 కేజీల బియ్యంను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చౌగాని యాదగిరి, రైతు కోఆర్డినేటర్ జటంగి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, సైదులు, లింగారెడ్డి, కృష్ణారెడ్డి, సింహాద్రి, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీడీఎంఏకు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్

ఆలేరు, మార్చి 15, (ప్రభాతవార్త):

కుక్కల కోతుల దోమల నివారణకు గల చర్యలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ బుధవారం రోజున 5వ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, బాట సారులు మీద దాడి చేస్తూ ప్రాణ నష్టం కలుగచేస్తున్నాయి, చిన్న పిల్లలు, వృద్ధులు బయటికి వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతులో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని దోమల నివారణను అరికట్టే విషయంలో పూర్తిగా అయ్యింది, ఇప్పటివరకు 3 సం.ల కాల పరిమితిలో ఒక 2001 3 సార్లు కంటే ఎక్కువగా పాలక వర్గం ఏర్పడినప్పటి నుంచి అధికారులు నిర్లక్ష్యం వ్యవహ రించడం వల్ల ఆలేరు ప్రజలు విపరీతంగా ఇబ్బందులు గురి అవుతూ విషజ్వరాలతో బాధపడుతూ ప్రాణ, ఆస్తి నష్టాలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో వాటికి పెంపకాలకు స్థలాలు కేటాయించి, వాటి సంరక్షణకు సంబంధించి చర్యలు తీసుకోగలరు, విజ్ఞప్తి చేశారని చెప్పారు.

## పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

ఆత్మకూర్ఎస్, మార్చి 15, (ప్రభాతవార్త):

ఆత్మకూర్ఎస్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. మోడల్ స్కూల్లో 151 మందికి విద్యార్థులకు 40 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 136 మంది విద్యార్థులకు 17 విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. పరీక్షా కేంద్రాలలో డీఈసీ లక్ష్మయ్య కాలేజీలో సోమయ్యలు విధులు నిర్వహించారు. పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. మోడల్ స్కూల్లో జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, రాఘు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.

## కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి: పిల్లుట్ల శ్రీనివాస్

మోతె, మార్చి 15, (ప్రభాతవార్త):



కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలని రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ రూపకర్త మాన్యశ్రీ కాన్షిరాం 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి పిల్లుట్ల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక పరివర్తన కోసం తన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఉపేందర్, ఏర్పుల సాయికృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీడీఎంఏకు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్

ఆలేరు, మార్చి 15, (ప్రభాతవార్త):

కుక్కల కోతుల దోమల నివారణకు గల చర్యలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ బుధవారం రోజున 5వ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, బాట సారులు మీద దాడి చేస్తూ ప్రాణ నష్టం కలుగచేస్తున్నాయి, చిన్న పిల్లలు, వృద్ధులు బయటికి వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతులో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని దోమల నివారణను అరికట్టే విషయంలో పూర్తిగా అయ్యింది, ఇప్పటి వరకు 3 సం.ల కాల పరిమితిలో ఒక 2001 3 సార్లు కంటే ఎక్కువగా పాలక వర్గం ఏర్పడినప్పటి నుంచి అధికారులు నిర్లక్ష్యం వ్యవహ రించడం వల్ల ఆలేరు ప్రజలు విపరీతంగా ఇబ్బందులు గురి అవుతూ విష జ్వరాలతో బాధపడుతూ ప్రాణ, ఆస్తి నష్టాలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో వాటికి పెంపకాలకు స్థలాలు కేటాయించి, వాటి సంరక్షణకు సంబంధించి చర్యలు తీసుకోగలరు, విజ్ఞప్తి చేశారని చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్‌పీటీసీ పుల్లారావు

మోతె, మార్చి 15, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామానికి చెందిన గోపగాని ఉపేందర్ ప్రియాంకల వివాహ వేడుకకు మోతె జెడ్‌పీటీసీ పందిల్లపల్లి పుల్లారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడపంగి యలవంచి, సోమగాని జానకిరాములు, సోమగాని సోమేష్, కాటమయ్య, లక్ష్మయ్య, వెంకన్న, డీలీప్, వేణు, నరేష్, సాయి, సైదులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు గదుల నిర్మాణానికి స్థల సేకరణ

ఆత్మకూర్ఎస్, మార్చి 15, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని కోటపాడు శెట్టిగూడ గ్రామంలో పాఠశాలను జిల్లా విద్యాశాఖఅధికారి అశోక్ బుధవారం సందర్శించారు. మన ఊరు మన బడి పథకం కింద కోటపాడు పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం 99 లక్షలు మంజూరు కాగా ఈ సందర్భంగా స్థల సేకరణ చేశారు. అనంతరం శెట్టిగూడెం గ్రామంలో మధ్యాహ్న భోజన పథకాన్ని, తొలిమెట్టు పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డీఈ మనోహర్, ఎంఈఓ దారాసింగ్, ఏఈ బాబురావు, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ వరికుప్పల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్, మార్చి 15 (ప్రభాతవార్త)

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో షాదీఖానాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమున్న వారికి కళ్లద్దాలతో పాటు మందులు అందజేయనున్నట్లు తెలిపారు. అవసరమైన వారిని గుర్తించి కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చింతల నాగేశ్వరరావు, డాక్టర్ బంకా వీరేంద్రనాథ్, లింగయ్య, ఎఎన్ఎం కల్పన, సాయిబిందు, రాధ, వరమ్మ, భవాని, ఆర్‌పి సునీత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమతా హిందీ ప్రచార పరిషద్ పరీక్షలో జయ విద్యార్థుల ప్రతిభ

కోదాడ రూరల్, మార్చి 15 (ప్రభాతవార్త)



భారతీయ సమతా హిందీ ప్రచార పరిషద్ వారు నిర్వహించిన జాతీయ హిందీ ప్రతిభ పరీక్షలో జయ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి మూడు బంగారు పతకాలు, మూడు వెండి పతకాలు సాధించారు. 5వ తరగతి నుండి అంజనశ్రీ, 6వ తరగతి నుండి హర్షవర్ధిని, 9వ తరగతి నుండి లోకేష్, 10వ తరగతి నుండి ఎండి మొహిసిన్‌లు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ వేణుగోపాల్, డైరెక్టర్లు జె. పద్మ, జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణులు అభినందించారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

కోదాడ టౌన్, మార్చి 15 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో వార్డు కౌన్సిలర్ ధరావత్ కైలాస్వామి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి చూపు సమస్యలతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కంటి చూపు సమస్యలు ఉన్న వారు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వార్డు సభ్యులు, ఆర్‌పిలు, ఎఎన్ఎంలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేరి మదర్ పాఠశాలలో ఎంఈఓ విచారణ

నాగారం 15 (ప్రభాతవార్త)



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న మేరి మదర్ ఆఫ్ హోప్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని పిడిఎస్‌యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోలెబోయిన కిరణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు బుధవారం విచారణ చేపట్టినట్లు ఎంఈఓ బాలునాయక్ తెలిపారు. పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తూ పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని విచారణలో నిర్ధారణైందన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విచారణ నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

# స్వచ్ఛమైన ఇంధన పరివర్తన ద్వారా వినియోగదారులకు సాధికారత కల్పించడం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

సాంప్రదాయ ఇంధన వనరులకు బదులుగా తరిగిపోని ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన నీరు, గాలి, సూర్యరశ్మి సముద్రపు తరంగాల శక్తి, భూతాపశక్తి, జీవశక్తి వంటి వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) భాస్కర్‌రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ వినియోగదారులు హక్కుల దినోత్సవం 2023 సందర్భంగా స్వచ్ఛమైన ఇంధన పరివర్తన ద్వారా వినియోగదారులకు సాధికారత కల్పించడం అనే అంశంపై వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మానవ జీవన విధానంలో వేగం, విజ్ఞానం పెరిగిందన్నారు. ఇంధనాలు అమూల్యమైనవని, ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యత అని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతికత రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతున్న నేటి కాలంలో కరెంటు లేని ప్రపంచాన్ని ఊహించడం కష్టం కాసేపు కరెంటు పోతే కాలం స్తంభించినట్లుగా అనిపిస్తుందన్నారు. శిలాజ ఇంధనాలు, న్యూక్లియర్ శక్తి వనరులు ప్రపంచానికి సరిపడా విద్యుత్‌శక్తిని అందించలేకపోతున్నాయని దానికి తోడు ఈ వనరుల లభ్యత పరిమితంగా ఉంటుందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులను తొలగించేందుకు తరగని ఇంధన వనరులు వినియోగానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. సాంప్రదాయ వనరుల వల్ల హరిత గృహ వాయువులు, కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు ఎక్కువై గ్లోబల్ వార్మింగ్‌కు దారితీస్తున్నాయని, అందుకే తరిగిపోని ప్రత్యామ్నాయ ఇంధన వనరులు నీరు, గాలి, సూర్యరశ్మి, సముద్ర తరంగాల శక్తి, భూతాప శక్తి,జీవశక్తి వంటి వాటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాల అవకాశాలను దెబ్బతీయకుండా ప్రస్తుత తరం యొక్క ఇంధన అవసరాలను అందరికి అందేలా చేయడం సుస్థిర ఇంధన వినియోగం యొక్క లక్ష్యమని అన్నారు.






**జిల్లా వినియోగదారుల కమీషన్ అధ్యక్షులు గౌ. క్రిష్టోఫర్ మాట్లాడుతూ,**

వినియోగదారులకు సరైన మార్గాన్ని చూపాల్సిన అవసరం వినియోగదారుల రక్షణ సంఘాల సభ్యులపై ఉందని అన్నారు. మనము ఏదైన వస్తువుర కొనుగోలు చేసినప్పుడు రసీదు గ్యారంటీ,నాన్యత ప్రమాణాలు విధిగా పరిశీలించి కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. వస్తువు కొనుగోలు చేసినప్పుడు పొందిన రశీదును వస్తు సేవలలో పొందే హక్కు అన్నారు. ఆ వస్తువు లేదా సేవలలో మీకు అక్రమంగాని, నాన్యత గాని లేనట్లయితే మీరు పొందిన రశీదు 2 సంవత్సరాల గడువు ఉంటుందని, ఆ లోపల మీరు వినియోగదారుల కమీషన్‌ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా హోటల్లు, ఐస్‌క్రీమ్‌పార్లర్లు, బేకరీలలో ఎక్కువగా నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆయన అన్నారు. ఆసుపత్రులలో కూడా అనేక రకాల సేవల పేరుతో ఎక్కువ మొత్తంలో చార్జి చేస్తున్నారు. అందుకోసం వినియోగదారుల కమీషన్ కార్యాలయంలో సంప్రదించి సరైన సమాచారాన్ని పొందాలని ఆయన కోరారు. సభ్యులు మాట్లాడుతూ సోలార్ సిస్టమ్‌పై ప్రజలకు విస్తృత ప్రచారం గావించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో భవనాలపై సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని, అందుకోసం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల తమ భూములు, పెద్ద పెద్ద భవనాలు, ఇండ్లపై కూడా సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వినియోగదారుల కమీషన్ సభ్యులు సంధ్యారాణి, వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వర్‌రావు, ఆర్‌టిఓ సురేష్‌రెడ్డి, వినియోగదారులు హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు హిమగిరి, జిల్లా వినియోగదారుల సమాచార సంఘం గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత: చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, మార్చి 15, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ యోగా ఆచరించడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వెల్లడించారు. బుధవారం నాడు నకిరేకల్ మినీ స్టేడియంలో కందాల పాపిరెడ్డి విద్యాసంస్థల చైర్మన్ అండ్ యోగా మాస్టర్ ఆధ్వర్యంలో ఏవియంఈ టెక్నో స్కూల్ విద్యార్థులచే (సహస్రరిథమిక్ యోగా) యోగ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై యోగ ఆసనాలు వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల యవ్వనంగా ఉంటారని అనేక శారీరక రుగ్మతల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో 30ఏండ్ల వయస్సు నుంచే ఎంతో మంది ఆరోగ్య సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని యోగా వల్ల మానసిక దీర్ఘకాలిక వ్యాధులు సైతం దూరమవు తాయన్నారు. ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకోవాలని కోరారు. యోగా వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందం కలుగుతుందన్నారు. చిన్నపెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు రోజు ఒక గంట లేదా అరగంట వ్యాయామంతో పాటు యోగా చేస్తే శరీరానికి చాలా మంచిదన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యాన్ని అందించాలనే గొప్ప సంకల్పంతో సిఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాలు, పట్టణాలలో పల్లె, పట్టణ ప్రకృతి వనాలతో పాటు క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, మార్చి 15, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన వందనపు లక్ష్మయ్య నిర్మల కూతురు సౌమ్య సుమంత్ వివాహ మహోత్సవం నల్లగొండలోని జిఎం ఫంక్షన్‌హాల్‌లో జరుగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డితో కలిసి ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వెలుగు రవి, పిట్టలగూడెం సర్పంచ్ పోతే రామచంద్రం, మాజీ సర్పంచ్ మంచికంటి లక్ష్మయ్య, అంకిశెట్టి శేఖర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్య దిష్టి బొమ్మను దగ్ధం చేయాలి

## -బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మధురి చంద్ర

రాజాపేట ప్రభాతవార్త:



మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దిష్టిబొమ్మను బీఆర్ఎస్ మహిళా నాయకులు దగ్ధం చేసి నిజాయితీని చాటుకోవాలని బుల్లెట్ మాధురి పిలుపునిచ్చారు. బుధవారం పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నకిరేకల్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దమ్ముంటే మీ పార్టీలోని మదమెక్కి కొట్టుకుంటున్న తెరాస నాయకులు అదే పార్టీలోని మహిళలను చులకనగా చూస్తూ, వాళ్ల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ వేధిస్తూ, బతికి ఉన్నప్పుడే మానసికంగా చంపుతున్న బీఆర్ఎస్ నాయకుల శవయాత్రలు దిష్టిబొమ్మలు తగల బెట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ యాస, బాషా తెలియనోడికి తెలంగాణలో పదవి ఎలా కట్టబెట్టారో ఆశ్చర్యంగా ఉందన్నారు. అందుకే ఉన్నత చదువులు చదువుకున్న వ్యక్తులని రాజకీయంగా ముందు ఉంచితే దేశ భవిష్యత్తు బాగుపడుతుంది కానీ ఇలాంటి వాళ్లకి పదవులు కట్టబెడితే సమాజం సర్వనాశనం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా బుక్ స్టాల్‌కి వెళ్లి తెలంగాణ సామెతలు, జాతీయాలు అనే పుస్తకాలను కొని, చదువుకోవాలని సూచించారు. అప్పుడైనా సహజంగా మాట్లాడే పదాలు వాడినమ లేక మేమే కల్పించినమ అనే వాస్తవం తెలుస్తుందని అని వాపోయారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ కాలి గోటికి సరిపోనోడు కూడా మీడియా ముందు సోయి లేకుండా మాట్లాడుతున్నారు అని, నిజంగా చిత్త శుద్ధి ఉంటే, అందరి ముందు యావత్ తెలంగాణ ఆడపడుచులకు క్షమాపణ చెప్పాలని లేకపోతే మును ముందు జరిగే పరిణామాలకు ఎమ్మెల్యే లింగయ్య పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు వినతి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

అన్ని రాజకీయ పార్టీల ప్రజాసంఘాల ఐక్య కారచరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను హైదరాబాద్ ఆయన నివాసంలో కలిసి 30 వేల పట్టణ ప్రయాణ సౌకర్యంతోన సంబంధం లేకుండా పట్టణ బస్టాండ్‌ను తరలించే ప్రయత్నం చేస్తున్నారని, తద్వారా వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్ల పడే పరిస్థితి ఏర్పడుతుందని, 50 సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన యాదగిరిగుట్ట పట్టణమంతా నిరుపయంగా మారే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే కొండపైకి ఆటోలు అనుమతించకపోవడం వలన 300 మంది ఉపాధి లేక ఆటో కార్మికులు 350 రోజులుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారని,దేవాలయంలో స్థానికులకు ఇవ్వాల్సిన ఉద్యోగాలను స్థానిక నిరుద్యో యువతకు కాకుండా ఇతరులకు అక్రమంగా ఇచ్చి స్థానిక నిరుద్యోగులను మోసం చేసారని, రిటైర్డ్ అయిన ఈవో గీతరెడ్డి నేరుగా ముఖ్యమంత్రితో సంబంధాలు ఉండడం వలన తన ఇష్టారంగా వ్యవహరిస్తూ భక్తులు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండాని నిర్లక్ష్యం చేస్తుందని ఐఏఎస్ ఆఫీసర్‌ను యాదగిరిగుట్ట దేవాలయం ఈఓగా నియమించాలని యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్‌ను యాదావిధిగా కొనసాగించడానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు మంద కృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాట్టబత్తిని ఆంజనేయులు, బీజేపీ పట్టణ అధ్యక్షులు బోనగిరి శ్యాం కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల నరేష్, బట్టు సతీష్‌రాజ్, ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుంది..

హుజూర్‌నగర్ మార్చి 15 ప్రభాతవార్త

నిరుద్యోగుల జీవితాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రెడపంగు రాము అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన పట్టణ యూత్‌కాంగ్రెస్ సమావేశంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడపంగు రాము మాట్లాడారు. టిఎస్‌పిఎస్‌సి ఎగ్జామ్‌పేపర్ లీక్ కావడంపై తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఫల్యాలతో కనీసం ఎగ్జామ్ పేపర్లకు భద్రత కల్పించడంచేతగాని బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను గద్దె దించేందుకు విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు అందరు ఏకమై కెసిఆర్‌ను గద్దెదించడం ఖాయమని, ఇలాంటి సంఘటనలవలన విద్యార్థులు, నిరుద్యోగులు డి ప్రెషన్‌కులోనై సహనం వీడి ప్రాణాలు కోల్పోతే యూత్ కాంగ్రెస్ సహించబోదని తగిన గుణపాఠం చెపుతామన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తానని యువతను నమ్మించి మోసం చేసి తన కుటుంబం మాత్రం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపి ఉన్నత పదవులను ఆశించి తెలంగాణ ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారన్నారు. నిరుద్యోగులు అనేక మంది కాంపిటేటివ్ ఎగ్జామ్ కోసం ఫ్యామిలీని విడిచి దూరంగా ఉంటూ, కోచింగ్ సెంటర్ ఫీజులు కట్టికష్ట పడి చదువుతుంటే వారి జీవితాలతో తెలంగాణ ప్రభుత్వం ఆటలాడుతుందని, రాబోయే ఎలక్షన్లలో ఇలాంటి మోసపూరిత సిఎం కెసిఆర్‌ను గద్దె దించేవరకు యూత్ కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజూ ర్‌నగర్ నియోజకవర్గ




యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కస్తాల రవీంద్ర, చెడపంగు బాలశౌరి, కస్తాల వీరబాబు, రెడపంగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన ఘనత టిడిపిదే

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త

రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదల ఆకలి తీర్చిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. బుధవారం కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశం మేరకు హుజూర్‌నగర్ పట్టణంలోని వర్తక, వాణిజ్య ప్రాంతాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేసి సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మూలంగానే నేడు తెలంగాణఅభివృద్ధికి బాటలు వేసిందన్నారు. హైదరాబాద్, సికిం ద్రాబాద్ మహానగరాలకు దీటుగా సైబరాబాద్ మహానగరాన్ని కట్టిన నాయకుడు చంద్రబాబునాయుడని అన్నారు. మండల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు, అధికారులకు మధ్య దూరాన్ని తగ్గించి అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. అట్టడుగువర్గాల అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశంపార్టీ పని చేసు ్తందన్నారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని



స్వీకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో హుజూర్ నగర్ పట్టణ పార్టీ కన్వీనర్ కొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల సైదు లు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కస్తాల కనకరత్నం , రాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిలో ఆకట్టుకున్న రామయణ సన్నివేశం

నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త




10వ తరగతి తెలుగు పాఠ్యాంశంలో భాగమైన రామాయణ కథాసారాంశాన్ని విద్యార్థులకు కను ్నలకు కట్టే విధంగాదృశ్యరూపంలో నిజమైన రామాయణంలా నేరేడుచర్లలోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీరామపట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు రామాయణంలో ప్రధాన పాత్రలైన దశరథ మహారాజు, జనకమహారాజు, కౌసల్య, సుమిత్ర, కైకేయి, శ్రీరామ, లక్ష్మణ, భరత, శత్రఘ్నులు, హనుమ, సుగ్రీవ, జటాయు,కుంభకర్ణుడు, రావణబ్రహ్మ తదితర వేషధారణలతో రామాయణ సారాంశం మొత్తాన్ని ఒక పాటరూపంలో నృత్యం తో అలరించారు. విద్యార్థుల ప్రదర్శన ప్రత్యక్షంగా శ్రీరామపట్టాభిషేకం జరుగుతుందా అనేవిధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొప్పుల రంగారెడ్డి, కరస్పాండెంట్ కొప్పుల భాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ రామా యణ సారాంశాన్ని తమ విద్యార్థులు స్వయంగా స్క్రిప్ట్, సంభాషణలు తయారు చేసి నిజమైన శ్రీరామపట్టాభిషేకాన్ని తలపించేలా చక్కటి ప్రదర్శన ఇవ్వడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యా ర్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆరోగ్య తెలంగాణే ధ్యేయంగా కంటి వెలుగు

అడవిదేవులపల్లి మార్చి 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో పేద ప్రజలు కంటి సమస్యలతో బాధపడకుండా ఉండేందుకు ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని మండల ఎంపిపి బాలాజీనాయక్ అన్నారు. మండలపరిధిలోని జిలకరకుంటతండా గ్రామపంచాయితీలో బుధవారం కంటి వెలుగు కార్య క్రమం ప్రారంభోత్సవంలో ము ఖ్య అతిథిగా డిసిఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొని ఎంపిపి బాలాజీనాయక్, జడ్‌పిటిసి కుర్రా సేవ్య, మాజీ ఎంపిపి కూరాకుల మంగమ్మ, గ్రామసర్పంచ్ కుర్ర పకీరాలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ కుర్ర పకీరా వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఎంపిపి బాలాజీనాయక్ మాటా ్లడుతూ గ్రామాలలో ప్రభుత్వం ఏరా ్పటుచేసిన ఉచిత కంటి వెలుగు శిబిరంలో కంటిసమస్య ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా అద్దాలు ఇస్తున్నారని అన్నారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నా ్నరని కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హుస్సేన్‌నాయక్, మాజీ సర ్పంచ్ బిచ్చానాయక్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్, కొర్ర అ శోక్, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# .నేరేడుచర్లలో ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## - 18 మంది విద్యార్థులు గైర్హాజర్

నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాం తంగా ప్రారంభమైనాయి. ఈ కేంద్రంలో స్థానిక స ్పందన జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గరి డేపల్లి మండలంలోని మోడల్ పాఠశాలకు చెందిన 274మంది విద్యార్థులకుగాను 18మంది విద్యార్థులు గైర్హాజరై నట్లు పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరిండెంట్ మాధవి తెలిపారు. విద్యార్థులకు త్రాగునీటి వసతి, వైద్యసేవలందించడం కోసం ఏఎన్ఎంలను పరీక్షకేంద్రాల వద్ద నియమించారు. పరీక్షకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

# నేడు అఖిలపక్ష సమావేశం

నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త

మిర్యాలగూడ జిల్లా సాధన కొరకు ఈనెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు నేరేడుచర్లలోని పాల్వాయి రమేష్ దుకాణం ఆవరణలో అఖిలపక్ష సమావేశాన్ని ఏరా ్టటు చేసినట్లు మిరా ్యలగూడ జిల్లా సాధన సమితి సభ్యులు ధూళిపాళ ధనుంజనాయుడు బుధవారం తెలిపారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ఘనంగా కాన్షీరామ్ జయంతి వేడుకలు

నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త

బహుజన్ సమాజ్‌పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్, నియోజకవర్గ ఉపాధ్య క్షులు జిలకర రామస్వామి, మండలకన్వీనర్ సురేష్‌బాబు, పల్లె సతీష్, రాకేష్, సందీప్, పలె ్ల విజయ్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్‌కు పునాదులు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త



నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్‌కు పునాదులని హుజూర్‌నగర్ మండల విద్యాధికారి భూక్య సైదానాయక్ అన్నారు.బుధవారం స్థానిక ఎస్ఎస్‌పి క్యాంప్ ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి భూక్య సైదానాయక్, 3వవార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్థాయి నుండి విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యాలు సాధించాలని తెలిపారు. అనంతరం స్వయంపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీవిద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యతిపతిరావు,సిఆర్‌పి సైదులు, పాఠశాలఉపాధ్యాయులు పుతిలిబేగం, శివయ్య, హైమావతి, రేపూరి శాంత, అనిత, అరుణకుమారి, లక్ష్మీకాంత్, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారం కోసం చిత్తశుద్ధితో

## -జాతీయ ప్రధానకార్యదర్శి అశోక్‌ఓంకార్

*మిర్యాలగూడ రూరల్, మార్చి 15 ప్రభాతవార్త*

వీర తెలంగాణ సాయుధ పోరాట సేనాని ఎంసిపిఐయు పొలిట్‌బ్యూరో సభ్యులు, కామ్రేడ్ భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి జీవితం నేటి తరాలకు అదర్శమని పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్‌ఓంకార్ అన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ వస్కుల మట్టయ్య అధ్యక్షతన బుధవారం మిర్యాలగూడలో జరిగిన భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభలో అయన పాల్గొని మాట్లాడుతూ బిఎన్ అశయం బహుజన రాజ్యాదికారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. బడుగు బలహీనవర్గాల కోసం కులం, అస్తులు, కుటుంబాన్ని త్యాగం చేసిన అదర్శ కమ్యూనిస్టు బిఎన్ అన్నారు. పోరాట యోధుని స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీలు ఉద్యమ ఐక్యతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



మాట్లాడుతూ బిఎన్ బతికి ఉంటే దారి తప్పి వ్యవహరిస్తున్న కమ్యూనిస్టు పార్టీల తీరుకు అసహ్యం చెందే వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపేందర్‌రెడ్డి, వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్, కుంభం సుకన్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, గోపి, అనిల్‌కుమార్, మురళి, కాశీ, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్దిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ క్రైం, మార్చి 15 ప్రభాతవార్త*

జిఓ 58 కింద అర్హులైన లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 49 మంది అర్హులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అర్డిఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), తహశీల్దార్ అనిల్‌కుమార్, నాయకులు నాగార్జునాచారి, బాసాని అలివేలుగిరి, బంటు రమేష్, సాధినేని స్రవంతిశ్రీనివాస్, కర్నె ఇందిరాగోవింద్‌రెడ్డి, కుర్రా చైతన్యకోటేశ్వర్‌రావు,



అమృతం దుర్గ్గసత్యం, మాజీద్ శ్రీనివాస్‌రెడ్డి , సైదిరెడ్డి , ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాయ మాటలు చెప్పి..మోసం చేసిన యువకుడు అరెస్ట్

*మిర్యాలగూడ క్రైం, మార్చి 15 ప్రభాతవార్త*

పెళ్లి చేసుకుంటానని యువతిని మోసం చేసిన యువకుడు బుధవారం మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సిఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన సంకబుడ్డి రాజు అలియాస్ రవికుమార్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఒక యువతిని ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి అమెకు అప్పటికే పెళ్లయినప్పటికీ అమెతో ఫోన్‌లో మాట్లాడి చాటింగ్ చేసి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి భర్తతో విడాకులు తీసుకునేలా చేసినట్లు తెలిపారు. అ తర్వాత అమెను పెళ్లి చేసుకోకుండా మోసగించాడు. దాంతో అమె ఈనెల 10న అత్మహత్యయత్నానికి పాల్పడింది. ఈనెల 12న మిర్యాలగూడ పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో తనను పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన రాజుపై ఫిర్యాదు చేసింది. కాగా టూటౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అతనిపై కేసు నమోదు చేశారు. సిఐ రాఘవేందర్ మాట్లాడుతూ యు/ఎస్ఇసి 116,417, 509,506ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసి నిందితుని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు.



# ఆయుష్మాన్ భారత్ ఆన్‌లైన్ ధరఖాస్తులు ప్రారంభం

*కొండమల్లేపల్లి ,15మార్చి, ప్రభాతవార్త:*



ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రధాని మోడి పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రారంభించారని ఎంపిటిసి చెనగోని శివగౌడ్ అన్నారు. మల్లేపల్లి పట్టణంలో బిజెపి పార్టీ ఎంపిటిసి శివగౌడ్ ఆధ్వర్యంలో సెంటర్ గుడి కొత్త కాంప్లెక్స్ నందు ఆయుష్మాన్ భారత్ ఆన్‌లైన్ ధరఖాస్తుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకాన్ని ప్రజలకు చేరవేయడానికి తన వంతు బాధ్యతగా ఆన్‌లైన్ ధరఖాస్తులు బుధవారం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ పథకానికి కేవలం 15రోజుల గడువు మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివగౌడ్ తెలిపారు. మొదటిరోజు జరిగిన ఆన్‌లైన్ ధరఖాస్తుల కార్యక్రమంలో మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ ప్రవన్షీ, జంగిటి మల్లేష్, నెల్లికంటి గోపి ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

*కొండమల్లేపల్లి ,15మార్చి, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రానికి 354 విద్యార్థులకు గాను 32మంది విద్యార్థులు గైర్హాజరుకాగా, శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో 215మందికి గాను 4గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.గురుకుల పాఠశాలలో విజయలక్ష్మి, శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో సురేష్ కుమార్‌లు చీఫ్ సూపరిండెంట్‌లుగా విధులు నిర్వహించారు. ఈ పరీక్షా కేంద్రాలను డివోలు చందునాయక్, రామస్వామి గౌడ్‌లు తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ శ్రీనివాస్, ఎస్ఐ.వీరబాబులు సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

*త్రిపురారం, మార్చి 15 ప్రభాతవార్త*

ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణలో భాగంగా కంపసాగర్ అదర్శపాఠశాల పరీక్ష కేంద్రంలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ బూర్గు నిర్మల తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 326 మంది విద్యార్థులకు గాను 298 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లన్నీ ముందస్తుగా చేపట్టడంతో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వహించినట్లు అమె తెలిపారు.

# రైతులు వాతావరణ మార్పులను గమనించండి

*త్రిపురారం, మార్చి 15 ప్రభాతవార్త*

ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరి సాగు చేస్తున్న రైతులు వాతావరణ మార్పులను గమనించాలని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు తెలిపారు. బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ హైద్రాబాద్‌లో వాతావరణ కేంద్రం అందించిన ముందస్తు వాతావరణ సమాచారం మేరకు రాబోయే ఐదు రోజుల్లో ఒక మూడు సార్లు వర్షాలు పడే అవకాశం ఉన్నందున మందుల పిచికారి ఎరువులు చల్లడం లాంటి కార్యక్రమాలు చేపట్టవద్దన్నారు. అధిక వర్షాలు వస్తే పొలంలో నీటి నిలువలను తగ్గించాలన్నారు.

# నేడు షాదిముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*చండూరు,15మార్చి, ప్రభాతవార్త:*

చండూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద స్థానిక శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం షాదిముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిదంగా 58,59 జివోలలో పాట్లు పొందినవారికి పట్టాలను పంపిణి తెలిపారు.

# 2వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం

*చండూరు,15మార్చి, ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలోని గెస్ట్‌హౌజ్‌లో బుధవారం 2వ వార్డు ప్రజలకు కంటివెలుగు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులందరూ కంటి పరీక్షలు చేయించుకుని కంటి అద్దాలు తీసుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్ వెంట మాదగోని శేఖర్, బొమ్మరగుని వెంకటేశం, ఏఎన్ఎంలు , ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం



*చండూరు/గట్టుప్పల్,15మార్చి, ప్రభాతవార్త:*

కంటివెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని గట్టుప్పల మండలం అంతంపేట గ్రామంలో బుధవారం ఎంపిటిసి బంతిలాల్ ఉప సర్పంచ్ జయమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని, ఆర్థిక స్థోమత లేక కంటి పరీక్షలు చేయించుకోలేనివారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమం 10రోజుల పాటు ఉంటుందని ,మొదటిరోజు 132మంది కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 40మందికి మందులతో నయమవుతుందని, 26మంది కంటి ఆపరేషన్లు అవసరమని, 39మందికి కళ్లజోళ్లు కొద్దిరోజుల్లో అందజేస్తామని ,27మందికి కళ్లజోళ్లు , మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, ప్రశాంతి, ఏఎన్ఎంలు అరుణ, మేరి,సునీత, ఆశావర్కర్లు మత్యాలి, సునీత, దుర్గ, మమత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో క్రీడా ప్రాంగణాలకు ప్రాధాన్యత - ఎంపిపి పెండెం సుజాత

గరిడేపల్లి,మార్చి 15 ప్రభాతవార్త

ప్రతి పల్లెలో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ కోరారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామం లో ఎన్‌ఆర్ఇజిఎస్ నిధులు 2లక్షలతో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని బుధవారం జడ్‌పిటిసి పోరెడ్డి శైలజతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఎక్కడ పడితే అక్కడ ఖాళీ స్థలాలు ఉండటం వల్ల పిల్లలు ఆటలు ఆడుకునేవారని, ప్రస్తుతం పల్లెలలో సైతం ఖాళీ స్థలాల జాడే కనిపించడం లేదన్నారు. దీంతో పిల్లలకు విద్యార్థులకు ఆడుకునేందుకు స్థలాలే కరువయ్యాయని తెలిపారు. దీంతో పాటు మారుతున్న కాలం టివిలు, సెల్‌ఫోన్‌లు రావటంతో పిల్లలు ఆటలు మరిచిపోతున్నారని దీంతో క్రీడా సామర్థ్యం, శారీరక దారుఢ్యం లేకుండపోతుందన్నారు. ఇది ఇలానే కొనసాగితే ముందు తరాల వారి ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు గ్రామాల్లో క్రీడా ప్రాంగణా ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో క్రీడా స్థలాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయటం ద్వారా పిల్లలు, విద్యార్థులు క్రీడల్లో తమ నైపుణ్యం,స్నేహభావం, సమైక్యతను పెంపొందించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడివో వనజ, సర్పంచ సుందరి నాగేశ్వరరావు,





ఎంపిటిసి మేకల స్రవంతి, శోభన్‌బాబు, పంచాయతి కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం హుండీ ఆధాయం లెక్కింపు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 15:



హాలియా మున్సిపాలిటీ కృష్ణానది ఒడ్డున వెలిసిన శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వరస్వామి 2022-23 వార్షిక హుండీ ఆధాయాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు లెక్కించారు. ఇట్టి హుండీ ఆధాయం 62,420 రూపాయలు, స్వామివారికి వెండి కన్నులు, రాగి నాగపడిగా వచ్చినట్లు ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు ముజ్జ శ్రీహరి, ముజ్జ శివన్నారాయణ, నకిరేకొయిన సత్యనారాయణ, గోపిశెట్టి నర్సింహా, ఆలయ ఉపాధ్యాక్షులు సముద్రాల అరవింద్, మేకపోతుల వేణుగోపాల్‌రెడ్డి, ఆలయ యూత్ అధ్యక్షులు మేకల సతీష్, ఆలయ ధర్మకర్త పిట్టల భవానిశంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## -కేంద్రాలను సందర్శించిన ఆర్డీఓ, డిఎస్‌పి

మిర్యాలగూడ క్రైం, మార్చి 15 ప్రభాతవార్త

పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. మిర్యాలగూడ పట్టణంలో ఏడు పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల,శ్రీగౌతమి, వాగ్దేవి, సినాప్స్, బైపాస్ వద్ద టిఎస్ గురుకుల, కెఎల్ఎన్ బాలికల(సాకేత), కెఎల్ఎన్ బాలుర జూనియర్ కళాశాల కేంద్రాలో ్ల ప్రశాతంగా పరీక్షలు ప్రారంభమయ్యాయని అధికారులు పేర్కొన్నారు. నిమిషం అలస్యమైన పరీక్ష కేంద్రంలో అనుమతి లేదని నిబంధన ఉండడంతో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు వేసవి దృష్ట్యా విద్యార్థుల కోసం తాగునీటితో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. మిర్యాలగూడ పట్టణంలో పరీక్ష కేంద్రాలను ఆర్డీఓ బి.చెన్నయ్య, డిఎస్‌పి



వెంకటగిరిలు సందర్శించి పరీక్షల నిర్వహణ తీరు ఏర్పాట్లు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. అదే విధంగా ఇంటర్మీడియట అధికాలు కేంద్రాలను సందర్శించారు. పరీక్ష కేంద్రాలకు వెళ్ళేందుకు విద్యార్థులకు సౌకర్యం ఆర్టీసి ప్రత్యేక బస్సులను నడిపారు.

# పోషం వెంకట్‌రెడ్డిని పరామర్శించిన ఏఐసీసీ సభ్యులు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 15:



ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని వచ్చిన అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పోషం వెంకట్‌రెడ్డిని మాజీ సీఎల్పీ నేత, ఏఐసీసీ సభ్యులు కుందూరు జానారెడ్డి బుధవారం పరామర్శించారు. ఈసందర్భంగా అయన అరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని ముచ్చటించారు. అయన వెంట కర్నాటి లింగారెడ్డి, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# మొక్కల పెంపకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

కిష్టాపురం(మిర్యాలగూడరూరల్,మార్చి 15 ప్రభాతవార్త

తెలంగాణకు హరితహారంలో భాగంగా అందించే వనసర్సీల్లో పెంచే మొక్కలను నూరుశాతం నాణ్యత ప్రమాణాలు పాటించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని గూడూరు, కిష్టాపురం, కొత్తగూడెం గ్రామాల్లో వనసర్సీలను పర్యవేక్షించి వనర్సరీల నిర్వహణ, మొక్కలకు సంరక్షణకు ఏర్పాటు చేసిన షెడ్‌నెట్, క్రమ తప్పకుండా మొక్కలకు నీళ్లు అందించడంతో పాటు వనసేవకులు అందుబాటులో ఉండి మొక్కల బాధ్యతలను చూడాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అయా గ్రామపంచాయతీలో ్ల మొక్కలను పెంచాలన్నారు. అమె వెంట ఇంచార్జి ఎపిఓ కళావతి, టిఏలు రాజేశ్వరి,



రేణుక, అండాలు, పంచాయతీ కార్యదర్శులు పుల్లారెడ్డి, జానకిరాములు, నవీన్‌కుమార్‌లున్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, మార్చి 15 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండల సర్వసభ్య సమావేశం ఈనెల 16న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30గంటలకు ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు. అమె వెంట కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావులున్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి:


మిర్యాలగూడ క్రైం, మార్చి 15 ప్రభాతవార్త



కంటి వెలుగు వైద్య ఉచిత శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని 35వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని గాంధీనగర్‌లో కంటి వెలుగు 2వ విడత కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రజలందరికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన కంటి అద్దాలు అందజేయాలన్నారు. ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, డాక్టర్ శిరీష, పిఎంఓ శ్రీధర్, సూపర్‌వైజర్ బండ్ల రాంబాబు, ఎఎన్ఎంలు మాధవి, విజయలక్ష్మి, రోజా, గీతాలక్ష్మి, నిర్మల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు కృషి చేస్తా:

త్రిపురారం, మార్చి 15 ప్రభాతవార్త



డబుల్ ఇంజన్ ప్రభుత్వాలతోనే అభివృద్ధి సాధ్యమన్న బిజెపి అశయాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అ పార్టీ మండల ప్రధానకార్యదర్శి ధనావత్ గోవింద్‌నాయక్ అన్నారు. పార్టీ మండల ప్రధానకార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన అయనను పార్టీ మండలశాఖ అధ్యక్షులు నర్సింగ్ యాదగిరిగౌడ్ బుధవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి కటికం మల్లిఖార్జున్, నాయకులు మేదరి సైదులు, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన మోర్చ నాయకులు కేతావత్ రమేష్‌నాయక్, రాంబాబు, లచ్చునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి కృషి చేస్తా: శ్రీనివాస్

మిర్యాలగూడ అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో 48 వార్డుల్లో టిడిపి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని నూతనంగా పార్టీ కన్వీనర్‌గా ఎన్నికైన వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల సాధికారత కోసం అవిర్భావించిన టిడిపిని చంద్రబాబు హయంలో మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. తనపై నమ్మకంతో పట్టణ కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, క్రమశిక్షణ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కన్వీనర్ దుర్గాప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా కంటి వెలుగు: ఎమ్మెల్యే సునీత

ఆలేరు, మార్చి 15, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంకు రోల్ మోడల్‌గా కంటి వెలుగు పథకమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు స్థానిక రహదారి బంగ్లాలో డాక్టర్ రూన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలన చేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో ఉన్న ప్రజల కోసం 13306 కంటి వెలుగు వెసులుబాటు కల్పిస్తే, 19 జనవరి ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 4,138 మంది కంటి వెలుగు పరీక్షలు నిర్వహించాగా అందులో భాగంగా ఒక వెయ్యి ఆరు మందికి రీడింగ్ గ్లాస్ అద్దాలను అందజేశామని, ఇతర లోపాలు ఉన్నవారికి 482 మందికి ఆర్డర్ ఇవ్వడం జరిగిందని వచ్చిన తర్వాత డోర్ డెలివరీ చేస్తారని, అందరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేశ్, పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆలేరు మాజీ సర్పంచ్ దాసి సంతోష్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, పత్తి వెంకటేష్‌పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

నార్కట్‌పల్లి, మార్చి 15 ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రాలలో అధికారంలోకి రావడం ఖాయమని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకన్న జోస్యం చెప్పారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ప్రస్తుతమున్న పాలకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజాధనాన్ని దోచుకు ంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశమంతటా మళ్ళీ కాంగ్రెస్ అధికార పగ్గాలను పుచ్చుకుని సుస్థిర పాలనను అందిస్తుందని ఆయన అన్నారు. ఈ నెల 16 నుండి సూర్యాపేట, ఖమ్మం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క, ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల సారధ్యంలో నిర్వహించనున్న హాథ్‌సే హాథ్ జోడో పాద యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కోమటిరెడ్డి



నాయకత్వంలో నకిరేకల్ టిక్కెట్టు తనకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నకిరేకల్ యూత్ నాయకుడు మేడబోయిన నాగరాజు, నార్కట్‌పల్లి టౌన్ ప్రెసిడెంట్ ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సీనియర్ నాయకులు వేముల సత్తయ్య, ఔతరాజు వెంకన్న, షేక్ రఫీ, హుస్సేన్, వనమాల రమేశ్, గునగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# యాదయ్యకు సీపీఎం నాయకుల ఘన నివాళి

చిట్యాల రూరల్, మార్చి 15 ప్రభాతవార్త: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు నాతి భూస్వామి యాదయ్య ప్రథమ వర్ధంతిని ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య స్మారక స్థూపానికి, అలాగే పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల వీరారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదయ్య పార్టీలో చురుగ్గా పని చేస్తూ ప్రజా కళాకారుడిగా పాటలు పాడుతూ ప్రజలను చైతన్యపరుస్తూ ఉండేవాడని, నాటికలలో భూస్వామి పాత్ర పోషించడంతో ఆయన పేరే భూస్వామిగా మారిందన్నారు. అలాంటి కళాకారుడు మన మధ్య లేకపోవడం తన కుటుంబానికి, పార్టీకి తీరనిలోటన్నారు. ప్రజా సమస్యలపై పనిచేస్తూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నాతి విజయ్, లింగస్వామి, సుందరయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, మండల కమిటీ



సభ్యులు నెల్లికంటి నరసింహ, సుర్కంటి రాంరెడ్డి, ఆరూరి శంభయ్య, గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, దేశబోయిన లింగస్వామి, ఎల్లంల బసవయ్య, దేశబోయిన నర్సింహ, ఆరూరి దుర్గయ్య, ఆరూరి నర్సింహ, గడ్డం నర్సిరెడ్డి, గోలి నర్సింహ, దాసరి భిక్షం, ఉంగరాల వెంకటగాంధీ, ఇంజమూరి సంజీవ, మహంకాళి ముత్యాలు, గోలి యాదయ్య, బొంతల సాయిప్రసాద్‌రెడ్డి, గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తోపుచర్లలో ఘనంగా కాన్షీరాం 89వ జయంతి వేడుకలు

మాడ్గులపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: మాడ్గులపల్లి మండలం, తోపుచర్ల గ్రామంలో బుధవారం బహుజన పితామహుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరాం 89వ జయంతి వేడుకలను అంబేద్కర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు బహుజన సమాజ్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గం బిటిసెల్ ఇన్‌చార్జ్ వల్లపుదాసు ప్రణవ్ కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంబేద్కర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష కిట్‌ల పంపిణీ బహుజన పితామహుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరాం 89వ జయంతి వేడుకలను పురస్కరించుకుని బుధవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అంబేద్కర్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు, బహుజన సమాజ్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గం బిటిసెల్ ఇన్‌చార్జ్ వల్లపుదాసు ప్రణవ్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో ఒక సంచలనం, ఒక చరిత్ర మనీ మాఫియా, మీడియా సహకారం లేకుండా భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో 600 కులాలను ఏకం చేసి ఒక దళిత మహిళా మూర్తిని నాలుగుసార్లు ముఖ్యమంత్రిని చేసిన ఘనత మాన్యశ్రీ కాన్షీరాంకే దక్కిందన్నారు. తూటా పేలకుండా లాఠీచార్జీ



లేకుండా పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను సైకిల్ మీద ప్రచారం చేస్తూ పేబాక్ టుద సొసైటీ నినాదంతో నా ప్రజలు పాలకులు కావాలని బాబాసాహెబ్ అంబేద్కర్ కలలను నిజం చేసిన ఏకైక వారసుడు కాన్షీరాం అని పిలుచుకుంటున్నామన్నారు. ఆయన ఆశయాల సాధనకు నడుంకట్టిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు నూకపంగ నరేష్, వల్లెపు నరేష్, వల్లపుదాసు నాగరాజు, సైదులు, సురేందర్, శివ, సందీప్, చంటి, నరేందర్, రవి, కిరణ్, నవీన్, శ్రీకాంత్, సతీష్, యాదగిరి, గౌతమ్, నూకపంగ మహేష్, పాల్వాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్లాట్ల వేలం పాట

నల్లగొండ, మార్చి 15 ప్రభాతవార్త: నార్కట్‌పల్లి మండలం యల్లారెడ్డిగూడెం గ్రామంలోని రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్ షిప్‌లోని 133 ఓపెన్ ప్లాట్లు, 253 పాక్షిక నిర్మాణ గృహాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్యభవన్ నల్లగొండలో నేటి నుండి నెల 18 వరకు భౌతిక వేలం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 10 గంటల నుండి వేలంపాట నిర్వహించబడుతుందని, ఆసక్తి గల వారు 10 వేల రూపాయల డిడిలు జిల్లా కలెక్టర్ పేరున తీసుకుని పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. అన్ని అనుమతులు కలిగి ఎటువంటి చిక్కులు లేకుండా డిటిసిపి లేఅవుట్‌లో ప్లాట్ గజానికి రూ.6వేలు, పాక్షిక నిర్మిత గృహాలకు రూ.6,000/- నుండి రూ.10,500/- వరకు అఫ్‌సెట్ ధరగా ప్రభుత్వం నిర్ణయించినందున అతి తక్కువ ధరకే ప్లాట్లను సొంతం చేసుకునే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరికి మంచి వైద్యం అందించడమే లక్ష్యం

నార్కట్‌పల్లి, మార్చి 15 ప్రభాతవార్త: భారతదేశంలోని ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సదుపాయాలను అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమమని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తరాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని మాండ్ర గ్రామంలో బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల కొరకు దాదాపు రెండు వందల మందికి ఈకేవైసి చేయించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన రమేష్, పాలడుగు నగేష్, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మేడి గణేష్, బిజెపి సీనియర్ నాయకుడు పున్నా శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు జెరిపోతుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కు అందజేత

నార్కట్‌పల్లి, మార్చి 15 ప్రభాతవార్త:



నిరుపేదలకు ఖరీదైన వైద్యం అందుబాటులో ఉంచుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నులకు అభయహస్తం అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని మాధవ యడవెల్లి గ్రామానికి చెందిన అలుగుబెల్లి రాధిక అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర చికిత్స అవసరమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.1,25,000/- రూపాయల ఎల్ఓసి చెక్కును వారి కుటుంబ సభ్యులకు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

# వెంకన్న మృతదేహానికి నివాళులర్పించిన బిఎల్ఆర్



మాడ్గులపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు వెంకన్న గుండెపోటుకు గురై మంగళవారం అర్ధరాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తోపుచర్లలోని వెంకన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుని కుటుంబానికి సర్పంచ్ మంగ యాదగిరి రూ.5వేల ఆర్థిక సహాయం :గుండె పోటుకు గురై మృతి చెందిన తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు వెంకన్న కుటుంబ సభ్యులకు గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి రూ.5వేల ఆర్థిక సహాయం ప్రకటించగా అట్టి నగదును బిఎల్ఆర్ చేతుల మీదుగా మృతుని కుమారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నగవెల్లి మదు, రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, శ్రీనివాస్, వెంకన్న, గమిని నిరంజన్, పాల్వాయి శ్రీనయ్య, వల్లపుదాసు చిన్న వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

## -పాదూరి శశిధర్‌రెడ్డి

వేములపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

ఈనెల 17 నుంచి 29వ తేదీ వరకు జరిగే సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక సీపీఎం మండల కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి జన చైతన్య యాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతోన్మాద, కార్పోరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతాలను ఏర్పాటు చేసి యాత్రలు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 17న వరంగల్‌లో ప్రారంభమయే జన చైతన్య యాత్ర ఈనెల 25, 26,27 తేదీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొనసాగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ ప్రాంతాలలో ఈ యాత్ర కొనసాగుతుందని చెప్పారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాదాన్ని, కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్న ప్రజా సంపదను ప్రజలకు వివరించి చైతన్యపర్చనున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలనే టార్గెట్ చేసి బిజెపి ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. దేశంలో ఒకే మతం, ఒకే కులం, ఒకే పార్టీ, ఒకే విధానం ఉండాలని మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. అందులో భాగంగానే ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నాడని



ఆరోపించారు. తమ మాట వినని రాజకీయ నాయకులను ఈడి, సిబిఐల పేరిట దాడులు చేయించి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి అధికారం వస్తే అరాచక పాలన సాగుతుందని బిజెపి అడ్డుకునేందుకు కమ్యూనిస్టు పార్టీలు ఐక్య ఉద్యమాలు చేస్తున్నాయని తెలిపారు. ఈ యాత్రను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మాలోతు వినోద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల పిల్లుట్ల సైదులు, రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ పతాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యం కోసం పాట చిత్రీకరణ

హుజూర్‌నగర్ మార్చి 15 ప్రభాతవార్త

ప్రజా చైతన్యం కోసం హుజూర్‌నగర్ తదితర ప్రాంతాలలో పాట చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. స్వతంత్రం వచ్చి 75సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య మాట్లాడుతూ అద్దాల మేడలో కొందరు, నిలువ నీడలేని వారు కొందరు, బిజినెస్ స్కూల్‌లో, విదేశాలలో కొందరు చదువుతుంటే బడిమెట్లు ఎరగని బాధితులు ఎందరో, అపోలో ఆస్పత్రిలో కొందరికి వైద ్యం, వైద్యం అందక మరణిస్తున్న వారు కొందరు, గోదావరి, కృష్ణమ్మ పరుగులు పెడుతున్న బీడు భూములు ఎదురు చూసు ్తన్నవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందే ..డీజిల్, పెట్రోల్, గ్యాస్, రైల్వే ఛార్జ ీలు పెంచి, కరెంటు, బస్‌ఛార్జీలు,



నిత్యావసర వస్తు వుల ఛార్జీలు, అధిక ధరలు పెంచి ఇద్దరు తోడు దొంగలై మాట్లాడుతున్నారు. ప్రజలు గమనిస్తునా ్నరు. ఇలాంటి వారికి ఓటు ద్వారా బుద్ధి చెపుతారని అలా ప్రజలను చైతన్యం చేయడమే ఈ పాట ఉద్ధేశ్యమని జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి బాదె నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చిత్రీకరణలో పాల్గొన్న వారు బాద అభినవ్, చైతన్య, సుగుణ, వెంకటేశ్వర్లు, వీరస్వామి, మైబు తదితరులు పాల్గొనా ్నరు.

# కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## -కెజికెఎస్ రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

వేములపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికై మార్చి 15 నుండి 25వరకు జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో కల్లుగీత కార్మికుల కల్లు మండవాల దగ్గరికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కల్లు గీత కారి ్మకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభుత్వం గీతన్న బంధు పథకం ప్రకటించి ప్రతి గీత కార్మిక కుటుంబానికి 10లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. డిమాండ్ల సాధన కోసం మార్చి 15 నుండి 25 వరకు జరిగే కల్లుగీత కార్మికుల సమస్యల పరిషా ్కరానికై కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు ఆధ్వర్యంలో చేపట్టే పాదయాత్రను వివిధ గౌడ సంఘాలు, వృత్తి సంఘాలు బహుజనులు, బీసీ సంఘాలు, స్వచ్ఛంద



సంస్థలు, వివిధ రాజకీయ పార్టీల నాయకత్వం రాజకీయాలకతీతంగా ఈ పాదయాత్రని స్వాగతించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, జిల్లా సహాయ కార్యదర్శి మక్తాల లింగస్వామి, బొమ్మగాని శ్రీను, నాగయ్య, శ్రీను, గోపాల్, సైదమ్మ, సావిత్రమ్మ, ఎంకమ్మ, లచ్చువమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టాటా ఏఐఏ బీమా చెక్కు అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 15 ప్రభాతవార్త



మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన పార్తబోయిన నర్సింహారావు డిసెంబర్ నెలలో మృతి చెందారు. ఆ యన కోదాడ బ్రాంచ్ టాటా ఏఐఏ జీవిత బీమా పాలసీదారుడు. నామిని అయిన అతని భార్య పార్తబోయిన సై దమ్మకు రూ.లక్ష ఇన్సూరెన్స్ చెక్కును సర్పంచ్ షేక్ సలీమా రంజాన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సంద ర్భంగా టాటా ఏఐఏ బ్రాంచ్ మేనేజర్ పొలిశెట్టి సైదులు మాట్లాడుతూ టాటా ఏఐఏ మైక్రో లైఫ్ ఇనూ ్సరెన్ ్స పేద ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఇన్సూరెన్ ్స పాలసీలు కల్పిస్తుందని, తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఇన్సూరెన్ ్స లబ్ది చేకూర్చే విధంగా ఉన్నందున ప్రతి ఒక్కరు టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ, మీగడ రామయ్య, గండు మల్లయ్య, గండు చి న సైదులు, మాడ్గుల చిన మల్లయ్య, ఆవుల వెంకటయ్య, శోభ, షేక్ తరవి, జ్యోతి, నాగమ్మ, రమణ, కవిత, మాధవి, మంగమ్మ గురవయ్య, మైక్రో ఇన్సూరెన్స్ ఏజెంట్లు జ్యోతి సీతారాములు, సుశీల, నాగమ్మ, నాగలక్ష్మి, సునిత, వీరమ్మ తదతరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ ఆధ్వర్యంలో కాన్సీరాం జయంతి వేడుకలు

దేవరకొండ,15మార్చి,ప్రభాతవార్త:



బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీరామ్ 89వ జయంతి వేడుకలు బుధవారం బహుజన సమాజ్‌వాది పార్టీ దేవరకొండ నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ అసెంబ్లీ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ కాన్సీరామ్ తన జీవితాన్ని త్యాగం చేసి బహుజనులకు రాజ్యాధికారం అనే రుచి చూపిన గొప్ప రాజకీయ వేత్త అని అని కొనియాడారు.భారతదేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన యుపిలో నాలుగుసార్లు మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన రాజకీయ దురంధరుడు కాన్సీరామ్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాదికారం సాధించాలని బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పార్టీని తన బుజస్కంధాలమీద వేసుకుని తెలంగాణలో గడపగడపకు విస్తృతంగా చొచ్చుకుపోయి ప్రజల ఆధరాభిమానాలు పొంది రాజ్యాధికారం దిశగా పయనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలలో బిఎస్పీ గెలుపే దిశగా పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాంసెఫ్ నాయకులు డా.రాజారావు, మహిళ కన్వీనర్ సహాని, కొండ లలిత, పట్టణాధ్యక్షుడు అట్టికేశ్వరం దయాకర్, మల్లిఖార్జున్,ఎర్ర యాదయ్య, శ్రీకాంత్, మహ్మద్ ఇమ్రాన్ ఖాన్, శ్రీకుమార్, దత్తు నాయక్, మంగు నాయక్, ఇంజమూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేయాలి

దేవరకొండ,15మార్చి,ప్రభాతవార్త:



నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడుతున్న టిఎస్‌పిఎస్‌సిని వెంటనే ప్రక్షాళన చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజిని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట పిడిఎస్‌యు,ఏఐఎస్‌ఎఫ్ యుఎస్‌ఎఫ్‌ఐ, ఎన్‌ఎస్‌యుఐ, వైఎస్సార్‌టిపి, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం టిఎస్‌పిఎస్‌సి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి లీకేజికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లీకేజికి బాధ్యత వహిస్తూ చైర్మన్ రాజీనామా చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు ఎండి సిరాజ్, వంగూరి వెంకటేష్, నూనె సురేష్, రాజు నాయక్, వల్లమల్ల ఆంజనేయులు , పానుగంటి శ్రీకాంత్, బుడిగ వెంకటేష్; రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డైరీ ఇనాగ్‌రేషన్ కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 15 ప్రభాతవార్త

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జిల్లా పంచాయితీ అధికారి ఎన్.యాదయ్య ఆధ్వర్యంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం పిఎస్, టిఏ, ఎఫ్‌ఏలతో రివ్యూ నిర్వహించారు. అనంతరం డైరీ ఇనాగ్‌రేషన్ సందర్భంగా ఎంపిపి మాటా ్లడుతూ పంచాయితీ కార్యదర్శుల రోజువారి కార్యక్రమాలు, జాబ్‌ఛార్ట్, ప్రభుత్వ జివోలు ఉన్నాయన్నారు. పంచాయితీ కార్యదర్శులకు డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శాంతకుమారి, ఎంపివో మౌలానా, మహ్మద్ షరీఫ్, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంటు ్ల, ఈ పంచాయితీ ఆపరేటర్లు సాయి, లక్ష్మి, బాణోతుప్రసాద్, సాయిగోపి, సిబ్బంది తదితరులున్నారు.

# చెట్లనడుమ అల్లకుపోయిఉన్న కరెంట్‌తీగలు

## ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోని వైనం

రామన్నపేట, మార్చి15 ప్రభాతవార్త

ప్రమాదం పొంచిఉన్నా పట్టించుకోని పాలకులు, అదికారులు ఒకరిపై ఒకరు అభియోగాలు మోపుకుంటూ నిర్లక్ష్యం వహిస్తున్న వైనం మండలకేంద్రంలో ఎక్కడ చూసినా కన్పిస్తూనే ఉంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డువైపు వెళ్ళే ప్రధాన రహదారి వెంట, కొమ్మాయిగూడెం, అలాగే పాతహరిజనవాడలో చెట్లమధ్యనే కరెంట్‌తీగలు అల్లుకుపోయి ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకునే నాదుడే కరువయ్యారని స్థానికులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న చెట్లకింద ఏండను భరించలేక సేదతీరాలకున్న ప్రయాణికులు తెలియక ఆ చెట్లను పట్టుకున్నా ప్రమాదం తప్పదు, కాగా వర్షాల కారణంగా మరింత



ప్రమాదం వాటిల్లే అవకాశాలు ఉంటాయని ఇప్పటికైనా గ్రామపంచాయితీ పాలకులు సంబందిత అధికారులు స్పందించి ప్రమాదభరితంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సకాలంలో తగిన చర్చలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధ్యాయుల సెల్‌ఫోన్ వాడకంపై నిషేధం నామమాత్రం..

ప్రభాతవార్త-నల్లగొండ

సెల్‌ఫోన్ మానవ జీవితంలో ఒక భాగమైంది. ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ ఉపయోగించడం వలన పాఠశాల సమయం, విద్యా బోధనలో నాణ్యత, ఏకాగ్రత లోపిస్తుంది. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం, విద్యాశాఖ ద్వారా తరగతి గదుల్లో సెల్‌ఫోన్ నిషేధిస్తూ గతంలోనే జీవో జారీ చేసింది. కానీ దాని అమలులో అధికారుల అలసత్వంతో ఇప్పటికీ అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు విచ్చలవిడిగా సెల్‌ఫోన్లు వినియోగిస్తున్నారు. దీంతో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులపై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. త్వరలో పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాల అవసరాలకు కాకుండా వ్యక్తిగత విషయాలకు సెల్‌ఫోన్లు ఉపయోగించకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. జీవో ఏం చెబుతోంది? పాఠశాల తరగతి గదుల్లోకి సెల్‌ఫోన్ తీసుకెళ్లడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ద్వారా గతంలో ఉత్తర్వులు జారీ అయ్యాయి. జీవో ప్రకారం ప్రతి ఉపాధ్యాయులు తమ వెంట తీసుకొచ్చే సెల్‌ఫోన్లను పాఠశాల సమయంలో ప్రధానోపాధ్యాయుని వద్ద ఉంచాలని, తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో తీసుకొని వెళ్లాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాఠశాల విరామ సమయంలో, అత్యవసర సమయంలో ప్రధానోపాధ్యాయుని అనుమతి మేరకు సెల్‌ఫోన్ ఉపయోగించడానికి మాత్రమే అవకాశం కల్పించినట్లు అధికారులు చెబుతున్నారు. తరగతి గదుల్లోకి సెల్‌ఫోన్ తీసుకెళ్లడాన్ని నిషేధించిన అధికారులు దాని అమలుతీరుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. ఫలితంగా పాఠశాలల్లో సెల్‌ఫోన్ వినియోగానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. విద్యార్థులకు నష్టం. తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ ఉపయోగించడం వల్ల పాఠశాల సమయం వృథా అవుతుంది. విద్యాబోధనకు ఆటంకం కలగడమే కాకుండా విలువైన సమయాన్ని విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుంది. బోధన విషయంపై ఏకాగ్రత కోల్పోతున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను అనుకరిస్తూ ఇంటివద్ద సెల్‌ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు. పూర్తిస్థాయిలో చదువును పక్కనబెట్టి గంటల తరబడి సెల్‌ఫోన్లకే పరిమితమవుతున్నారు. తద్వారా క్రమశిక్షణ



దూరమై, క్రమేపి చదువుల్లో వెనకబడిపోతున్నారు. మరోవైపు కొందరు ఉపాధ్యాయులు తమ సొంత వ్యాపారాల కోసం పాఠశాల సమయాన్ని వృథా చేస్తున్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. పాఠశాల అవసరాలకు మాత్రమే..పాఠశాల సమయంలో పాఠశాలకు సంబంధించిన రికార్డులు, రిపోర్టులు వంటి అంశాలు, పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాల్లో మాత్రమే ఉపాధ్యాయులు తమ సెల్‌ఫోన్లను ఉపయోగించాల్సి ఉంటుంది. అనవసరంగా సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ పాఠశాల సమయాన్ని వృథా చేయకూడదు. ప్రభుత్వం ఆదేశాలను పాటించాల్సి బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉంది. ప్రతి ఉపాధ్యాయుడు తమకు తాముగా నైతికత పాటించి విద్యార్థులకు న్యాయం చేయాలని నల్లగొండ జిల్లాకు చెందని పలువురు ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు. మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం..పాఠశాల సమయంలో సెల్‌ఫోన్లను వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇదివరకే అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయుల సమావేశాలలో సైతం సెల్‌ఫోన్‌ని పాఠశాల సమయంలో అవసరం లేని విషయాల్లో వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాలలో సెల్‌ఫోన్ వినియోగిస్తున్నాట్లు మాదృష్టికి వస్తే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నామని మండల విద్యాధికారులు చెబుతున్నారు.

# తెలంగాణపై మాటతప్పని సోనియాగాంధీ

## హాత్‌సేహాత్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

డిండి, మార్చి 15 ప్రభాతవార్త

అరవై సంవత్సరాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన దేవత సోనియాగాంధీ అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, జడ్పీ మాజీ చైర్మన్ నేనావత్ బాలునాయక్ అన్నారు. హాత్‌సేహాత్ జోడో యాత్రలో భాగంగా ఆయన మండలంలోని ఖానాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ జోత్య తండాలో బుధవారం రోజున గ్రామంలో ప్రతి గడపగడపకు హాథ్ సే హాత్ యాత్రను చేపట్టారు. ఈసందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ 2004లో తెలంగాణ గడ్డపై తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ మాట ఇచ్చారని గుర్తు చేశారు. మాట తప్పక మడమ తిప్పక సోనియా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. కానీ, ఇచ్చిన రాష్ట్రం ఇవాళ ఎవరిపాలైందో మీరు ఆలోచన చేయండని ప్రజలను కోరారు. కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చారా? తెలంగాణ ఉద్యమకారులను, నిరుద్యోలను ఈ యాత్రలో ఆలోచన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ పై కోపంతో బీజేపీ వైపు చూస్తే పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టేనని హెచ్చరించారు. గుజరాత్ మోడల్ కావాలో ఛత్తీస్‌గఢ్ మోడల్ కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. ఎవరి చేతిలో పెడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుందో ఆలోచించి నిర్ణయం తీసుకోండని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇల్లు లేని ప్రతీ పేదవాడికి కట్టుకునేందుకు రూ.5లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఖాళీగాఉన్న లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ



చేస్తామన్నారు. పేద రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని హామీఇచ్చారు. అలాగే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, పిసిసి మాజీ అధికారప్రతినిధి ఎంఏ సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, డిండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాణిక్యమ్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ లక్పతి నాయక్, ప్రతాప్ నగర్ సర్పంచి జరుపుల లక్ష్మీతిరుపతనాయక్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులుగా మారిన గీతాంజలి విద్యార్థులు



కట్టంగూర్, మార్చి 15 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ కె.వి.ప్రకాష్, ఉపాధ్యాయులు ఉషాప్రకాష్, సుప్రభ, నిమ్మనగోటి వెంకటేష్, మౌనిక, పర్వీన్‌ఆరా, భువనేశ్వరి, రాధ, ప్రశాంతి, కల్పన, నయోమీ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

కట్టంగూర్, మార్చి 15 ప్రభాతవార్త




గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కంటి చూపు లోపించి ఇబ్బంది పడుతున్నటువంటి ప్రజల కోసమే తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని అయిటిపాములలో జరుగుతున్న కంటివెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టినటువంటి కంటి వెలుగుతో పేదు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఆరోగ్యశాఖ మంత్రి కన్నీరు హరీష్‌రావు నిరంతరం పేద ప్రజల ఆరోగ్యం క్షేమం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా వైద్యసిబ్బందికి ఎంపిపి సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల వైద్యాధికారిణి డాక్టర్ బి.శ్వేత, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును పరిశీలించిన జడ్పీటిసి

కట్టంగూర్, మార్చి 15 ప్రభాతవార్త



మండల ముత్యాలమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బిల్లంకానిగూడెం నుండి బొమ్మగానికుంట వరకు రోడ్డుకోసం బాటను బుధవారం జడ్పీటిసి తరాల బలరామ్ పరిశీలించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో రోడ్డును నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ జెయి జమీల్, వార్డుసభ్యులు మన్నెం సైదమ్మ, అంజయ్య, సైదులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

డిండి, మార్చి 15 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని దొంతినేని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్ష బుధవారం రోజున ప్రారంభమయ్యాయి. మొత్తం 461 మంది విద్యార్థులకు గాను 433 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 28 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ప్రిన్సిపల్ తాడిశెట్టి నరసింహా తెలిపారు. అనంతరం రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి సెట్టింగ్ స్క్వాడ్‌గా ఆర్ఐ గోపరాజు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

# మోడీ మతోన్మాద నిరంకుశ విధానాలను తిప్పికొట్టాలి -సీపీయం

మోత్కూరు, ప్రభాతవార్త :
వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక వాదులు ఏకమై మోడీ మతోన్మాద నిరంకుశ విధానాలను తిప్పి కొట్టాలని, తన నిరంకుశ విధానాలతో భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య లౌకిక రాజకీయాలను నిర్వీర్యం చేస్తున్నారని సీపీయం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. బుధవారం పాలడుగు గ్రామశాఖ సమావేశం పెండి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ఆర్ఎస్ఎస్, బీజేపీ, మతోన్మాద భావజాలం, సమాఖ్య భారత జాతీయ వాదాన్ని, దేశ ప్రజలను, మతపరమైన మార్గాల్లో విభజిస్తుందని, అది దేశానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, దేశంలో మితవాద దాడికి తెరలేపిందన్నారు. మితవాద నాయా ఉదారవాద, ఆర్థిక విధానాల కలయిక హిందుత్వ ఏజెండా దూకుడు దేశ పురోగతికి పెను ప్రమాదాన్ని



సూచిస్తున్నాయని తెలిపారు మితవాద శక్తుల దాడులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వామపక్ష ప్రజాతంత్ర లౌకిక వాదులు ఏకమై, బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడం ద్వారా బలమైన రాజకీయ శక్తిగా ముందుకు పోగలమని పేర్కొన్నారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న అధాని, అంబానీ, సంస్థపై నోరు మెదపని మోడీ సర్కారు, పేదలు నిత్యం వాడుకునే ఇధనం, నిత్యావసర వస్తువుల ధరను పెంచి, సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి కల్పించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ, ప్రజావ్యతిరేక విధానాలను వామపక్షాలు, ప్రజాతంత్ర లౌకికవాదులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు, ఉద్యమాల ద్వారా ఐక్యంగా తిప్పికొట్టాలని, మనువాద భావ జాలాన్ని వెనక్కి కొట్టడమే లక్ష్యంగా జరిగే ఉద్యమాలలో, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీయం పాలడుగు గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు కొంపల్లి ముత్తమ్మ, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను తనిఖీ చేసిన అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

గుర్రంపోడ్, మార్చి 15, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా గుర్రంపోడ్ మండల పరిధిలో గల కొప్పోలు గ్రామంలో నర్సరీ, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులు తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపిడిఓ, ఏపిఓ, సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి ఇతర సిబ్బంది ఉన్నారు.

# ఒక్క నిమిషం నిబంధనను ఎత్తివేయాలి -ఎన్ఎస్‌యూఐ

మోత్కూరు, ప్రభాతవార్త :
ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష హాల్‌లోనికి అనుమతించము .. అన్న నిబంధన కారణంగా విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కారుపోతుల వెంకన్నగౌడ్, నిమ్మల శ్రీనివాస్‌యాదవ్‌లు అన్నారు. ఈ ఒక్క నిమిషం నిబంధనలను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ .. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సరైన రవాణా మార్గం కల్పించకపోవడం వల్ల పరీక్ష సమయానికి ఒక్కటి, రెండు నిమిషాలు సర్వ సాధారణంగా ఆలస్యం అవుతుందన్నారు. ప్రభుత్వం నిమిషం నిబంధన పెట్టి విద్యార్థుల రెండేళ్ళ జీవితంతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. ఒక్కనిమిషం నిబంధనతో రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒక్క నిమిషం నిబంధనలు ఎత్తి వేసి గతంలో



మాదిరిగానే పరీక్షలు నిర్వహించాలని, కనీసం 15 నిమిషాల వరకు సమయం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు ఎం.డి.సమీర్, జిల్లా సెక్రటరి గణగాని నగేష్, దొండ శ్రీశైలం, కోల శివకుమార్, గుండు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుడే రారాజు


మోత్కూరు, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షులు గుమిడేల్లీ పరుశురాములు మాట్లాడుతూ .. ఈ వ్యవస్థలో వినియోగదారుడే రారాజు అని, వస్తూ సేవల్లో నాణ్యత కొరవడినా, నష్టపోయిన వ్యవహారాన్ని పొందవచ్చునని, ఎలాంటి రుసుం లేకుండా వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చునని, కొనే ప్రతి వస్తువులోను, సేవా లోపం లేకుండా సరైన ధర, తూకం, నాణ్యత, స్వచ్ఛత కలిగినవి పొందే హక్కు వినియోగదారులకు ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేసగళ్ళ రాజు, కోశాధికారి గుగ్గిళ్ళ క్రిష్ణ, కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల సతీష్, ఇటికాల నరేష్, ఎర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దత్తత గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ద్వారా క్యాన్లు పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



కేసీఆర్ దత్తత తీసుకున్న వాసాలమర్రి కొనాపూర్ ఇబ్రహీంపూర్ గ్రామాల్లో బుధవారం బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో వాటర్ క్యాన్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దత్తత తీసుకోవడం వల్ల ఈ గ్రామానికి బీర్ల ఫౌండేషన్ నుండి సేవలు అందించలేకపోయామని, ఇక కేసీఆర్ పని అయిపోయిందన్నారు. మీ గ్రామానికి ప్రతి నిత్యం మీ కోసం అన్నారు. సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్న గ్రామంలో ఎవరికైనా రుణమాఫీ చేశారా అని అడిగారు. దత్తత తీసుకున్న ఈ గ్రామంలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చారా అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, రూ.500లకే గ్యాస్ అందిస్తామన్నారు. వాసాలమర్రి ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌బాబు, సర్పంచ్ బిచ్చు నాయక్, బిసి సెల్ రామగోని వెంకటేష్, ఎస్సీ రఘు, ఎస్టీ సెల్ పట్టు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు సోమల్ల వెంకటేష్, దొమ్మాట బాబు, నర్సింహులు, మెరుగు సత్యం, సతీష్, యాదగిరి, రామ్మోహన్ రెడ్డి, బాలకృష్ణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణ చర్యలు చేపడతామన్నా కెమికల్ కంపెనీలు


భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:
భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతిగూడెం గ్రామంలో రసాయన కంపెనీలు వెదజల్లుతున్న వాయి కాలుష్యం దాటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు కంపెనీలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమం మంగళవారం కూడా కొనసాగింది. కంపెనీలు వదులుతున్న వాయి కాలుష్యాన్ని వెంటనే అరికట్టాలని గ్రామంలోని ప్రజలు పశుసంపద పంటలు పూర్తిగా నష్టం వాటిల్లుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య నివారణలో పూర్తిగా చేపట్టే వరకు కంపెనీలను ప్రారంభించేది లేదని గ్రామస్తులంతా దీక్షలలో కంపెనీ యాజమాన్యాలు అంతా కలిసి గ్రామస్తుల వద్ద చర్చలకు దిగారు. అనంతరం కంపెనీ యాజమాన్యం ప్రతినిధులు, గ్రామస్తులకు లిఖితపూర్వకంగా 15 రోజుల్లోగా కాలుష్య నివారణకు పూర్తిస్థాయి చర్యలు చేపడుతామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు. అంతకు ముందుకు చౌటుప్పలన రూరల్ సీఐ మహేష్, ఎస్ఐ బాధ్యనాయక్ బందోబస్తు పరిరక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పగిళ్ల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగిల సుధాకర్ రెడ్డి, నాయకులు ప్రసాదం విష్ణు, చొప్పరి పాండు, గుణముని నరసింహ, మందాడి మహేందర్‌రెడ్డి, బాలం మలేష్, బడే బాలరాజు, పచ్చిమట్ల దశరథ, సప్పిడి సత్తిరెడ్డి, బడే కిరణ్, వారాల సత్తిరెడ్డి, ప్రసాదం కృష్ణ, పరమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ సభ్యత్వ భీమా, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## -పంపిణీ చేసిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని కంచనపల్లికి చెందిన బిఆర్ఎస్ సభ్యత్వం పొందిన పైళ్ళ గోపిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ ద్వారా రూ.2లక్షల చెక్ మంజూరు కాగా బుధవారం భువనగిరి క్యాంపు కార్యాలయం లబ్దిదారుడికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిల చేతులమీదుగా అందించారు. అదేవిధంగా పొద్దుటూరుకు చెందిన సిద్దబోయిన భిక్షపతికి సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరు అయిన రూ.2,60,000ల చెక్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, డేగల పాండు, చెరుకు శివయ్య, పలుసం రమేష్, నోముల మల్లేశం, మద్దెల మంజుల, పడమటి మమత, మాద శంకర్, కొమిరెల్లి సంజీవరెడ్డి, బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి,15మార్చి, ప్రభాతవార్త:

సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం అని, తెలంగాణ కంటి వెలుగు దేశానికి వెలుగు అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం గొల్లపల్లి ,ఘడియగౌరారం గ్రామాలలో కంటివె లుగు కార్యక్ర మంలో ఎమ్మెల్యే రవీంద్రకు మార్ పాల్గొని శిభిరాలను ప్రారంభించి మాట్లాడుతూ భౌతికంగా చూపు కోల్పోయినవారికి చూపు తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటివెలుగు అన్నారు. మానవ శరీరంలో అన్నిటికంటే కళ్లు ప్రధాన మని తెలిసికూడా కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపు కోల్పోతున్న లక్షలాది మందిని చైతన్యపరిచి ఆదుకోవాలనే ముఖ్యమంత్రి ఆలోచననుండి పుట్టినదే కంటివెలుగు కార్యక్రమం అని , ఈ కార్యక్రమం ప్రపంచంలోనే ఎక్కడా లేదని అన్నారు. బాదితులకు అక్కడికక్కడే కళ్లజోడు అందించడమే కాకుండా అవసరమ్యేవారికి ఆపరేషన్‌లు సంబందిత ఆసుపత్రులలో చేయించడం జరుగుతుందని తెలిపారు.చాలా మంది తమకు చూపు తక్కువైందని తెలిసి ఆసుపత్రులకు వెళ్లకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని , అలాంటి వారికోసమే కెసిఆర్ నేరుగా గ్రామాలలోకి వెళ్లి శిభిరాలు ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నారని అన్నారు. వైద్యఆరోగ్యశాఖ చేస్తున్న ఈ కంటివెలుగు ఉధ్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా స్టాండింగ్ కమిటి చైర్మన్, చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, డిప్యూటి డిఎంహెచ్‌వో కృష్ణకుమారి, మండల ప్రాధమిక ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు ఉజ్జిని లక్ష్మి విద్యాసాగర్ రావు, దార్ల విశ్వనాథం,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉజ్జిని నరసింహరావు, ఉప సర్పంచులు నక్కమోని ప్రేమలత పరమేష, ఎదుళ్ల ప్రియాంక గిరిబాబు, ఎంపిటిసి కుంభం శే ్వత శ్రీశైలంగౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా,బిసిసెల్ అధ్యక్షుడు అండేకార్ అశోక్ , ప్రచార కార్యదర్శి వింజ మూరి రవి, బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రఘురాంరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు , వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

చింతపల్లి,15మార్చి, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం మన ఊరు, మన ప్రభుత్వం -మనపథకాలు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం రాయినిగూడెం, కిష్టారాయినిపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి తాగునీరు అందించడం జరుగుతుందని, తండాలను గ్రామ పంచాయితిలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ లక్ష్యమని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని,బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు,రైతు భీమా, 24గంటల ఉచిత విద్యుత్, తదితర పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అదేవిదంగా గ్రామలలో సిసిరోడ్ల నిర్మాణం,వైకుంఠధామాలు,చెత్తసేకరణకు ట్రాక్టర్లు అందజేస్తుందని,రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలు నిర్మించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా స్టాండింగ్ కమిటి చైర్మన్, చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల కళమ్మ విజయ్, ఉప సర్పంచ్ గోపర్ల భారతమ్మ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, బిసి సెల్ అధ్యక్షులు అండెకార్ అశోక్,మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఉజ్జిని నరసింహారావు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,సర్పంచులు, ఎంపిటిసిలు ,తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు

చింతపల్లి,15మార్చి, ప్రభాతవార్త:

చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవార 8 వార్శికోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ప్రధానోపాద్యాయులు జంగయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో ఆటపాటలలో ముందుండాలని, ధైర్యంగా ప్రతి పోటీలో పాల్గొని విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి, ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, ట్రస్మా డైరెక్టర్ కోడి శ్రీనివాస్,ట్రెజరర్ చెన్నయ్య, జనరల్ సెక్రటరీ జివి రావు, స్టేట్‌లీడర్ వెంకట్‌రెడ్డి, శాంతినికేతన్ కరస్పాండెంట్ మసూద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మాతృశ్రీ స్కూల్ ప్రిన్సిపాల్, అంజన్‌గౌడ్, నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రాములు, సెంటిమెరీ స్కూల్ ప్రిన్సిపాల్ జహంగీర్, భారత్‌కాలేజి ప్రిన్సిపాల్ , పాఠశాల సిబ్బంది వంశికృష్ణ, మహేందర్, పాండు, రాఘువాచారి, మంజు, సంధ్య, కావ్య, శ్రీను, డాన్స్ మాస్టర్ చిన్న, తదితరులు పాల్గొన్నారు.




## కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఇంటర్ పరీక్షలు

చింతపల్లి,15మార్చి, ప్రభాతవార్త:



కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. చింతపల్లి మండల కేంద్రంలో జైహింద్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రారంభమయ్యాయి. 8:30ని.లకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇతరులు ఎవ్వరూ పరీక్షా కేంద్రాలలోకి ప్రవేశకుండా శాంతి భద్రలను పర్యవేక్షిస్తూ పోలీస్ సిబ్బంది 144 సెక్షన్ విధించారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రాలలోకి పంపించారు. ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు మొత్తం 205మంది విద్యార్థులకు గాను 199 మంది హాజరైనట్లు, 6గురు గైర్హాజరు అయినట్టు చీఫ్ సూపరిండెంట్ గీతరాణి తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. .పరీక్షల నిర్వహణకు హాజరయ్యే ఉపాద్యాయులకు కూడా సెల్‌ఫోన్ అనుమతించలేదని తెలిపారు. పరీక్షల నిర్వహణను దేవరకొండ ఆర్‌డివో గోపిరాం పరిశీలించారు. వారివెంట డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ బీక్య, హెడ్ కానిస్టేబుల్ నర్సింహ, సిట్టింగ్ స్క్వాడ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాదయ్య, మెడికల్ సిబ్బంది ఉన్నారు.

## యాసంగి 2021 22 సి.యం.ఆర్ ఈ నెలఖరులోగా పూర్తి చేయాలి:

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



2021 22 యాసంగి సీజన్ సియంఆర్ డెలివరీ ఈ నెలఖరులోగా పూర్తి చేయాలని మిల్లర్‌లు, ఎఫ్‌సిఐ అధికారులను అధనపు కలెక్టర్ (రెవిన్యూ) భాస్కర్‌రావు ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ పౌరసరఫరాల శాఖ ఎఫ్‌సిఐ అధికారులు, రైస్‌మిల్లర్లలో కలిసి నల్లగొండ పట్టణంలో ఎఫ్‌సిఐ గోదాం బఫర్ నిల్వ కేంద్రంను సందర్శించి ఆవరణలో మొక్కను నాటారు. యాసంగి 2021 22సియంఆర్ డెలివరీ, సియంఆర్ లారీల నుండి ఎఫ్‌సిఐ గోదాంలో అన్‌లోడింగ్ సమస్యలుపై చర్చించారు. యాసంగి 2021 22 సీజన్‌లో 2లక్షల 23వేల మెట్రిక్ టన్నుల సియంఆర్ లక్ష్యంగా కాగా ఒక లక్షా 93వేల మెట్రిక్ టన్నుల సియంఆర్ డెలివరీ చేయగా ఇంకా 30వేల మెట్రిక్ టన్నుల సియంఆర్ డెలివరీ చేయవలసి ఉందని 2023 మార్చి 31లోగా పూర్తి చేయాలని మిల్లర్‌లను, మార్చి 31వరకు యాసంగి 2021 22 సియంఆర్ మాత్రమే తీసుకోవాలని ఎఫ్‌సిఐ అధికారులను అధనపు కలెక్టర్ ఆదేశించారు. అధనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల డియం నాగేశ్వర్‌రావు,రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నల్లగొండ అధ్యక్షులు యాదగిరి, రైస్ మిల్లర్లఅసోసియేషన్ ప్రతినిధులు,

## తొలిరోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతం

దేవరకొండ,15మార్చి,ప్రభాతవార్త:



దేవరకొండ ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష తొలిరోజు ప్రశాంతంగా జరిగింది.పట్టణంలోని 4 పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల,బాలుర కళాశాల, ఆదర్శ పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలలో మొత్తం 1393 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 1298 మంది విద్యార్థులు హాజరుకాగా ,95మంది విద్యార్థులు వివిద కారణాలతో గైర్హాజరు అయ్యారు. పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, బి.మంగ్యా నాయక్, పరమేశ్వర్, నాయబ్ తహసీల్దార్ , ఏఎస్ఐ ఖదీర్, లు తనిఖి చేసి సిఎస్‌లకు, డివోలకు పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్షలు ప్రశాంతంగా జరపాలని ఆదేశించారు.